



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

శనివారం 04, అక్టోబర్ 2025


# కలెక్టర్ సారూ.... ప్రజల ప్రాణాలపై ఆర్ఎంపీల అధిక డోసులు



2 లో..

- ఎండీ, ఎంబిబీఎస్ లను మించిపోతున్న ఆర్ఎంపీ లు..
- వైద్య బృందానికి ఆర్ఎంపీ క్లినిక్లలో దర్శనమిచ్చిన మత్తు మందులు..
- ఆర్ఎంపీలపై నేటికీ చర్యలు చేపట్టని భద్రాద్రి జిల్లా డీఎంహెచ్ ఓ

చంద్రుగొండ సూర్య(మేజర్ న్యూస్) - కలెక్టర్ సారూ... చంద్రుగొండ మండలంలోని కొందరు ఆర్ఎంపీ, పీఎంపీలు అమాయక ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. గతంలో కొందరి వైద్యం వికటించి చాలా మంది రోగులు పెద్దాసుపత్రుల పాలవుతున్నారు. ప్రాథమిక వైద్యం మాత్రమే చేయాల్సిన వీరు అంతకుమించి చేస్తున్నారు. తమ క్లినిక్లలో బెడ్లు ఏర్పాటు చేసి వైద్యం అందిస్తున్నారు. ఫలితంగా ప్రజలు ఆరోగ్యపరంగా, ఆర్థికంగా నష్టపోతున్నారు. యాంటీబయోటిక్స్, స్టెరాయిడ్స్, ఐవీ ఫ్లూయిడ్స్ ఎక్కించవద్దనే నిబంధన ఉన్నా. కొందరు ఆర్ఎంపీ లు ఇవేమీ లెక్క చేయడం లేదు. ఇంజక్షన్లు ఇచ్చి. జిల్లా ఆసుపత్రులకు రిఫర్ చేసి సొమ్ము చేసుకుంటున్నారు. మండలంలో సుమారు 30 మంది ఆర్ఎంపీ, పీఎంపీలు ఉన్నట్లు ఇప్పటికే అధికారులు గుర్తించారు.

## ప్రజలను మోసం చేయడమే కాంగ్రెస్ పార్టీ నైజం

- పార్టీ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు రేగా..
- చిత్తశుద్ధి లేని పార్టీతో విసుగు చెందిన ప్రజలు..
- మాజీ ఎమ్మెల్యే మెచ్చా

2 లో..



## తిరుమలయపాలెం పోలీస్ స్టేషన్ లో ఆయుధపూజ



2 లో..

తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :- మండల కేంద్రమైన తిరుమలయపాలెం పోలీస్ స్టేషన్ లో స్థానిక ఎస్సై కూచిపూడి జగదీష్ ఆధ్వర్యంలో ఆయుధపూజను శుక్రవారం దుర్గదేవి అమ్మవారి నవరాత్రులులో భాగంగా ఆయుధాలకు, ప్రభుత్వ వాహనాలకు వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా పూజలు చేశారు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేసే ప్రతి పనిలో అధికారులు సిబ్బంది విజయం సాధించాలని ఆకాంక్షించారు.

## పండగలు ఐకమత్యానికి వేదికగా నిలవాలి - కూనంనేని

2 లో..



## మంత్రి పొంగులేటి గృహ ప్రవేశానికి విచ్చేసిన పలువురు ప్రముఖులు

మంత్రి తుమ్మల, ఎంపీ రఘురాంరెడ్డి పలువురు ఎమ్మెల్యేలు కార్పొరేషన్ చైర్మన్



2 లో..



కల్లూరు సూర్య న్యూస్ అక్టోబర్ 3 : మండలంలోని నారాయణపురం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నూతన గృహ ప్రవేశ కార్యక్రమం శుక్రవారం అంగరంగ వైభవంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి ఆహ్వానం మేరకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పార్లమెంటు సభ్యులు రఘురాంరెడ్డి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గల పలువురు ఎమ్మెల్యేలు కార్పొరేషన్ చైర్మన్లు విచ్చేయటంతో అట్టహాసంగా దసరా పండుగ వాతావరణం కనిపించింది.

## ప్రభుత్వ పాఠశాల ఫర్నిచర్ ధ్వంసం

- ప్రధాన ఉపాధ్యాయుడు ఫిర్యాదు
- ముగ్గురి పై కేసు నమోదు



2 లో..

సూర్య
శనివారం 04, అక్టోబర్ 2025

# కలెక్టర్ సారూ.. ప్రజల ప్రాణాలపై ఆర్ఎంపీల అధిక డోసులు..!!

ఇటీవల కొందరి క్లినిక్లపై వైద్య అధికారులు దాడులు నిర్వహిస్తే భయంకరమైన అధిక డోసుల మందులు గుర్తించారు వారిపై అధికారులు చర్యలు తీసుకోకపోవడం వలన మరల ఆర్ఎంపీ లు నిబంధనలకు విరుద్ధంగా వైద్యం చేస్తున్నారు. జిల్లా వైద్య అధికారులు. తనిఖీలు కొంతకాలం కాకుండా నిత్యం కొనసాగిస్తేనే మేలు అని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.



**- వైద్య శాఖ చర్యలు చేపట్టక పోవడం లో అంతర్యమేమిటి..!**

భద్రాద్రి జిల్లా వైద్య అధికారుల ఆదేశాల మేరకు చంద్రుగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య బృందం పలు ఆర్ఎంపి ప్రథమ చికిత్స కేంద్రాలపై ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడులలో మండల కేంద్రంలోని కొందరు ఆర్ఎంపీల క్లినిక్లలో అధిక మొతాదు స్టెరాయిడ్, మత్తు మందులు. అబార్షన్ కిట్లు, ప్రజల ప్రాణాలకు ప్రమాదకర మందులు గుర్తించి అచర్య పోయారు. ఆర్ఎంపీలు వాడుతున్న అధిక డోసుల గురించి సుమారు నెల రోజులు కావస్తున్నా నేటికీ జిల్లా వైద్య శాఖకు సంబంధించిన అధికారులు నిబంధనలకు విరుద్ధంగా వైద్యం చేస్తున్న ఆర్ఎంపీలపై చర్యలు చేపట్టకపోవడంలో ఆంతర్యమేమిటో అంతు చిక్కడం లేదని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక ఆర్ఎంపీ వైద్యులు, జిల్లా వైద్య అధికారుల కనుసన్నులలో వైద్యం నిర్వహిస్తున్నారా? లేకపోతే చర్యలు చేపట్టకపోవడంలో ఆంతర్యం డబ్బు బలమా? లేక రాజకీయ బలమా? అన్నది అర్థం కానీ పరిస్థితి నెలకొంది.

**- ఎంబిబిఎస్ వైద్యులుగా మారుతున్న ఆర్ఎంపీలు.**

మండలకేంద్రంలోని కొందరు ఆర్ఎంపీలు ఎబిబిఎస్ డాక్టర్ల అవతారమెత్తి హద్దులు మీరుతున్నాయి. ప్రథమ చికిత్స చేయాల్సిన ఆర్ఎంపీలు ఎంబిబిఎస్, ఎండీ వైద్యులను మించి చికిత్స అందిస్తున్నారు. మెడిసిన్ చదివిన వారు ఇస్తున్న మందుల గోలీల కంటే కొందరు ఆర్ఎంపీలు ఇస్తున్న యాంటీబయటిక్స్ ఎక్కువ. వీరిపై ప్రజలకు ఉన్న గుడ్డి నమ్మకమే కొన్నిసార్లు రోగుల ప్రాణాల మీదకు తెస్తుంది. జ్వరం వచ్చిన, అనారోగ్యం పాలైన రెండు ఇంజక్షన్లు వేసి అవసరం లేకున్నా సెలైన్లు తోపాటు, యాంటీబయోటిక్స్ అంటగట్టి అందిన కాడికి లాగుతున్నారు. కేవలం ప్రథమ చికిత్సకు మాత్రమే పరిమితం కావలసిన ఆర్ఎంపీలు మండలకేంద్రంలోని ప్రధాన రహదారి వెంట నర్సింగ్ హోమ్ తరహాలో బెడ్లు వేసి మరీ వైద్యం చేస్తున్నారు.

# మంత్రి పొంగులేటి గృహ ప్రవేశానికి విచ్చేసిన పలువురు ప్రముఖులు



గృహప్రవేశ కార్యక్రమంలో భాగంగా మంత్రి పొంగులేటి కుటుంబ సభ్యులు స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు దసరా పండుగ రోజునే మంత్రి పొంగులేటి గృహప్రవేశ కార్యక్రమం జరపటంతో ఆహ్వానాన్ని మన్నించి మంత్రి తుమ్మల, ఎంపీ రఘురాంరెడ్డి ఉమ్మడి జిల్లాలో గల ఇల్లందు భద్రాచలం పినపాక సత్తుపల్లి కోరం కనకయ్య తెల్లా వెంకట్రావు పాయం వెంకటేశ్వర్లు మట్టా రాగమయి రాష్ట్ర ఐ డి సి గిడ్డంగుల కార్పొరేషన్ల చైర్మన్లు మువ్వా విజయబాబు రాయల నాగేశ్వరరావు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ బేబీ స్వర్ణ కుమారి తో పాటుగా పొంగులేటి ప్రధాన అనుచరులు యాసా శ్రీకాంత్ పలువురు కాంగ్రెస్ పార్టీ ప్రముఖులు అధికారులు, అభిమానులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తరలిరావడంతో నారాయణపురం దసరా పండుగతో కళ కళ లాడింది ఈ కార్యక్రమంలో పొంగులేటి అభిమానులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# పండగలు ఐకమత్యానికి వేదికగా నిలవాలి - కూనంనేని



కొత్తగూడెంటౌన్,సూర్య (మేజర్ న్యూస్)- పండగలు ఐకమత్యానికి వేదికగా నిలవాలని, అనాదిగా వస్తున్న ఆచారాలను గౌరవిస్తూ ఐకమత్యంతో జరుపుకోవాలని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. శుక్రవారం కొత్తగూడెం పట్టణంలోని పలు ఏరియాలలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాలను ఎమ్మెల్యే కూనంనేని ముఖ్య అతిథిగా హాజరై సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనాదిగా వస్తున్న ఆచారాలను గౌరవిస్తూ పండుగలు, ఉత్సవాలు ఐకమత్యంతో జరుపుకొని మానవ సంబంధాలను మెరుగుపర్చాలని అన్నారు. ఉత్సవాల్లో పేద వర్గాలను భాగస్వామ్యం చేసి వారిలో సంతోషాన్ని నింపాలని కోరారు. ప్రజాస్వామ్య భారతదేశంలో కులమతాలకు అతీతంగా సోదరభావంతో పండుగలు జరుపుకోవడం మంచి పరిణామమని అన్నారు. ప్రజలు భక్తి మార్గాన్ని ఎంచుకోవడం వల్ల రాగద్వేషాలకు దూరంగా ఉంటారని, తద్వారా సమాజంలో శాంతి నెలకొంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్, జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల జములయ్య, వాసిరెడ్డి మురళి, ఎస్.కె.ఫహీమ్, జిల్లా సమితి సభ్యులు వంగ వెంకట్, మునిగడప వెంకన్న, రమణమూర్తి,ఖయ్యూం, కమల్, మధు, తూముల శీను, మండలరాజు, పాటి మోహన్, మాజీ కౌన్సిలర్లు యూసుఫ్, ధర్మరాజు, మునిగడప పద్మ, భూక్య శ్రీనివాస్, మాచర్ల శ్రీనివాస్, బోయిన విజయ్ కుమార్, బి.సత్యనారాయణ చారి, దుర్గ, తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలయపాలెం పోలీస్ స్టేషన్ లో ఆయుధపూజ

దుర్గమాత కరుణాకటాక్షాలు పోలీసులకు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షిస్తూ పూజలు నిర్వహించడం జరిగింది, చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా విజయదశమి పండుగను జరుపుకోవడం అలనాటి నుంచి వస్తున్న సంప్రదాయం సమాజంలో చెడును పారద్రోలెందుకు పోలీస్ విభాగం నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఈ సందర్భంగా సిబ్బంది, దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు

# ప్రజలను మోసం చేయడమే కాంగ్రెస్ పార్టీ నైజం



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)- ప్రజలను మోసం చేయడమే కాంగ్రెస్ పార్టీ నైజం అని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో మండల పరిధిలోని పార్కుల గండి గ్రామ సమీపంలో ఉన్న మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు కొబ్బరి క్షేత్రంలో శుక్రవారం మండల స్థాయి పార్టీ సమావేశం పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డా రమేష్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా రేగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ డబ్బు మదంతో విర్రవీగుతోందని డబ్బు వారి దగ్గర ఉంటే ప్రజా బలం మా దగ్గర ఉందని డబ్బుకి ప్రజా బలానికి మధ్య జరుగునున్న సంగ్రామంలో ప్రజాబలం విజయం తథ్యమని ఆయన జోస్యం చెప్పారు. ఈ క్రమంలోనే తెలంగాణ రాష్ట్ర ప్రజల సొమ్మును కాంగ్రెస్ నాయకులు వేరే రాష్ట్రానికి తరలిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలంటే కాంగ్రెస్ పార్టీ వారు జడుస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు.రానున్న ఎన్నికలలో కలిసికట్టుగా పనిచేసి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని రేగా పిలుపునిచ్చారు. అనంతరం అశ్వరావుపేట నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న వంద రోజులలో అమలు చేస్తామన్న హామీలను గాలికి వదిలేసి కొత్త మాటలతో కాలయాపన చేస్తున్నారని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఈ దిశలోనే జరగనున్న ఎన్నికలకు ఏ మొహం పెట్టుకొని ప్రజల్లోకి వెళతారు అంటూ ఆయన ప్రశ్నించారు. బీ ఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు చేసిన ప్రజా సంక్షేమ కార్యక్రమాలే శ్రీరామరక్ష అని జరగనున్న ఎన్నికలలో బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు నల్లేరు మీద నావ లాంటిదని ఆయన అన్నారు. కలిసికట్టుగా పనిచేస్తే విజయం తథ్యమని ఆయన ఆశ భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ రైతుబంధు జిల్లా అధ్యక్షులు రావు జోగేశ్వరరావు, నియోజకవర్గ నాయకులు సోయం వీరభద్రం, రైతు సంఘం నాయకులు అంకత ఉమామహేశ్వరరావు, నియోజకవర్గ నాయకులు దారా యుగంధర్, ములకలపల్లి మాజీ జెడ్పిటిసి సున్నం నాగమణి, మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు, జలగం వాసు బాబు, నాయకపోడు సంఘం నాయకులు రావుల శ్రీనివాసరావు, ఉద్యమ నాయకుడు గాజుబోయిన ఏసుబాబు, మండలంలోని పలు గ్రామాల నాయకులు పాల్గొన్నారు..

**- కాంగ్రెస్ ను వీడి పలువురు బిఆర్ఎస్ లో చేరిక**

మండల పరిధిలోని పార్కుల గండి సమీపంలోని మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు కొబ్బరి తోటలో జరిగిన బీఆర్ఎస్ మండల స్థాయి సమావేశంలో మండలంలోని పట్వారి గూడెం, గణేష్ పాడు, దురదపాడు, గ్రామాలకు చెందిన పలువురు మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వర రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు బీఆర్ఎస్ పార్టీని నమ్మిన వారికి పార్టీ అన్నివేళల అండగా ఉంటుందని ఆయన తెలిపారు.



# ప్రభుత్వ పాఠశాల ఫర్నిచర్ ధ్వంసం

సూర్య మేజర్ న్యూస్: -ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఫర్నిచర్ను ధ్వంసం చేశారంటూ అందిన ఫిర్యాదు పై స్థానిక ఎస్సై వెంకటకృష్ణ కేసు నమోదు చేసిన ఘటన మండలంలో చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దసరా ఉత్సవాల్లో భాగంగా గురువారం మండల పరిధిలోని రామానుజవరం గ్రామంలో జరిగిన బతుకమ్మ ఉత్సవ ముగింపు వేడుకలలో గ్రామానికి చెందిన రామకృష్ణారెడ్డి,వీరశేఖర్ రెడ్డి, బ్రహ్మారెడ్డి అనే యువకులు 10 గంటలకు సమయంలో స్థానిక ప్రాథమిక పాఠశాలకు సంబంధించిన నేమ్ బోర్డును తొలగించడమే కాకుండా పాఠశాలలోని గదులకు రక్షణ కోసం ఏర్పాటుచేసిన తాళాలను పగలగొట్టి,ఫర్నిచర్ ను ధ్వంసం చేశారని,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడైన తాళ్లూరి వెంకటప్పయ్య ఫిర్యాదు చేయగా,స్థానిక పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ వెంకట్ కృష్ణ విచారణ జరిపి,ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి

-రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల
-పాల్వంచ మండలం లో కాంగ్రెస్ నాయకుల విసృత పర్యటన



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)-స్థానిక సంస్థలకు త్వరలో జరగనున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన అభ్యర్థులను గెలిపించాలని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాస రావు అన్నారు. పాల్వంచ మండలం పరిధి లోని పలు గ్రామాల్లో శుక్రవారం కొత్వాలతో పాటు కాంగ్రెస్ నాయకులు విసృతంగా పర్యటించారు. మండలం పరిధిలోని దంతెల బోర, ఎస్సీకాలనీ,సంగెం, నారాయణరావు పేట, నాగారం,రంగాపురం,నాగారం కాలనీ,జగన్నాథ పురం, తోగ్గుడెం, తదితర గ్రామాల్లో పర్యటించిన సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అధికారం లో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నదన్నారు. గ్రామాల్లో ఉన్న కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటున్నారని స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని లికొత్వాలలి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బరిపటి వాసుదేవరావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జాలె జానకి రెడ్డి, మాజీ జడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, ఆర్‌టిఏ మెంబెర్ బాదర్ల జోషి, కాంగ్రెస్ నాయకులు ఎస్‌విఆర్‌కే ఆచార్యులు, ఉండేటి శాంతి వర్ధన్, ధర్మసోత్ ఉపేందర్ నాయక్, డిష్ నాగేశ్వర రావు, బండి నాగరాజు, తోడోజు బ్రహ్మాచారి, ధర్మసోత్ రాములు, బానోత్ బాలాజీ, మెంటం రాము, తెల్లం మల్లేష్, మల్లయ్య, కొర్రయ్య, కోలేటి రాంబాబు, మక్బూల్, శ్రీలత రెడ్డి, కన్నయ్య, గంగుల వెంకటేశ్వర్ రెడ్డి, మంచ్య, పర్వ సురేందర్ రెడ్డి, దేవా, హతిరాం భూక్య ప్రసాద్, సమ్మయ్య, కొండం పుల్లయ్య, మాలోతునంద నాయక్, బండపల్లి వెంకటనారాయణ, కృష్ణారెడ్డి, బాదర్ల నాగేశ్వరరావు, కీసర రామ్మూర్తి, భూక్య గిరి ప్రసాద్, పాల్గొన్నారు.

# జాతిపిత గాంధీ సిద్ధాంతాలు సమాజానికి మార్గదర్శకం

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్





**కొత్తగూడెం ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)-** జాతిపిత మహాత్మా గాంధీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాల్లో మనమంతా నడవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పిలుపునిచ్చారు. ఐడిఓసి కార్యాలయంలో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధులలో అగ్రగణ్యుడైన గాంధీజీ సత్యాగ్రహం, అహింసాయుత పోరాటం ద్వారా భారత స్వాతంత్ర్యానికి మార్గం సుగమం చేశారని తెలిపారు. ఆయన చూపిన ఆలోచనలే కేవలం భారతదేశానికే కాకుండా ప్రపంచానికి కూడా మార్గదర్శకత్వం చేశాయని గుర్తు చేశారు. గాంధీజీ సిద్ధాంతాలను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో ఆచరిస్తే సమాజం సత్సమాజంగా మారుతుందని పేర్కొన్నారు.అలాగే గాంధీ బోధనలు నేటి యువతకు ఎంతో ప్రేరణాత్మకమని, క్రమశిక్షణ, నిజాయితీ, సేవాభావంతో ముందుకు సాగితేనే సమాజం అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ తన వృత్తి, వ్యక్తిగత జీవితం, సామాజిక బాధ్యతలలో గాంధీజీ ఆచరణను అనుసరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఓ సంజీవరావు, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ షర్ఫుద్దీన్, ఏటీవో వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దేవీ నవరాత్రులను పురస్కరించుకొని మహా అన్నదానం



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- మండల కేంద్రంలో హరిహర ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, ఆలయాల అభివృద్ధి ప్రదాత మారగాని శ్రీనివాసరావు నూతనంగా నిర్మించిన శ్రీ పెద్దమ్మ తల్లి,శ్రీ ముత్యాలమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో నిర్వాహకులు దేవీ నవరాత్రులు వైభవంగా జరిపిస్తున్నారు. మండపం లోని అమ్మవారు కనక దుర్గాదేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. శుక్రవారం అమ్మవారి మండప ప్రాంగణంలో మహా అన్నదానాన్ని ఏర్పాటు చేశారు. గ్రామంలోని భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ఆలయాల నిర్మాణ దాతతోపాటు గ్రామంలోని పెద్దలు అన్నదానానికి సహాయ సహకారాలు అందించారని తెలిపారు. దేవీ నవరాత్రులతో ప్రాం దేవీ నవరాత్రులతో సంచరించుకుంది.అమ్మ వారి దర్శనానికి విచ్చేసే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. శనివారం అమ్మవారి శోభ యాత్ర ఎంతో వైభవంగా నిర్వహిస్తున్నామని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ధారావత్ పుల్లారావు, శ్రీనివాసరావు, నాగేశ్వరావు, లాకావత్ జగదీష్, భూక్యా చెన్నారావు, మహిళాలు, తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా గాంధీజీకి నివాళులు



పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)- విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఆనంతరం అధ్యక్షులు చింతోజు బ్రహ్మ రావు మాట్లాడుతూ స్వాతంత్ర్యం సాధించడంలో గాంధీ సారధిగా నిలబడ్డాడని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ కే జానీ మియ్యా, టీ కన్నయ్య, ఏ సుందర్ రావు,జే బిక్షం, జీ గోవిందరావు, ఏ కోటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి నూతన గృహప్రవేశం

-హాజరైన టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు



సుజాతనగర్,సూర్య (మేజర్ న్యూస్)- కల్లూరు మండలం నారాయణపురం గ్రామంలో రాష్ట్ర రెవెన్యు, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారి నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి లకు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట సొసైటీ చైర్మన్ మండే హనుమంతరావు, మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు కరీం పాషా,ఓబీసీ జిల్లా సెక్రటరీ బొబ్బాల.వెంకట్ యాదవ్, సుజాతనగర్ మండల అధ్యక్షులు కసనబోయిన లక్మణ్, యువజన నాయకులు తేజావత్. శ్రీనివాస్, మరియు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ జాగృతి భద్రాద్రి జిల్లా అధ్యక్షుడిగా డి.వీరన్న ఎన్నిక



కొత్తగూడెం ఆర్‌సి,సూర్య (మేజర్‌న్యూస్)- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జాగృతి నూతన అధ్యక్షుడిగా డి.వీరన్న నియమిస్తూ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఉత్తర్వులను జారీ చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం కొత్తగూడెం పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. భద్రాద్రి జిల్లా నూతన అధ్యక్షుడిగా ఎంపిక చేసినందుకు కవితకు కృతజ్ఞతలు తెలిపారు. భద్రాద్రి జిల్లాలో ప్రజా సమస్యలను పట్టించుకోకుండా పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఉమ్మడి జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్న భద్రాద్రి జిల్లా అభివృద్ధిలో వెనుకబడే ఉందన్నారు. ఆంధ్రాలో కలిపిన 5గ్రామలను పంచాయతీలను తిరిగి తెలంగాణలో కలిపేవరకు పోరాటాలను ఉధృతం చేస్తామన్నారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేసి ఇల్లందు నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేయాలన్నారు. జిల్లాలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై కవిత సారథ్యంలో పోరాటాలను ఉధృతం చేస్తామన్నారు. భద్రాద్రి రాముడి మాన్యాలను కాపాడాలని డిమాండ్ చేశారు. త్వరలో భద్రాద్రి జిల్లా పూర్తిస్థాయి కమిటీని ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జాగృతి ఆటో విభాగం జిల్లా అధ్యక్షుడు రాంబాబు, ఇల్లందు నియోజకవర్గ ఇన్చార్జ్ మాళోత్ రాజేందర్ నాయక్, విద్యార్థి విభాగం జిల్లా నాయకులు సురేష్, అంగన్వాడి యూనియన్ జిల్లా అధ్యక్షులు సునీత, ప్రభుత్వ ఆస్పత్రి కాంట్రాక్ట్ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఆదినారాయణ, సుగుణ, విజయ, ప్రవీణ్, సత్యవతి, ఆటో యూనియన్ నాయకులు ముజాహిద్, దేశి ప్రసాద్, రాంబాబు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## పలు శుభకార్యాలకు హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి షాబీర్ పాషా

చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్) - మండలంలోని జనగాం గ్రామపంచాయతీ కాలనీలో సిపిఐ మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి ఆధ్వర్యంలో జరిగిన దేవి శరన్నవరాత్రుల మహెూత్సవ వేడుకలకు సిపిఐ జిల్లా కార్యదర్శి షాబీర్ పాషా ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా షాబీర్ పాషాకు నిర్వాహకులు శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు వీరస్వామి మనుమరాలు ఓనీల మహెూత్సవం, ఉర్దూగర్ మాజీ కోఆర్డినేటర్ యాకూబ్ మనవరాలు బారసాల కార్యక్రమం లో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# గ్రూప్ రాజకీయాలకు తావు లేకుండా ఎన్నికలలో కలిసికట్టుగా పని చేయాలి





**-ఎమ్మెల్యే జారే**

దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) - గ్రూపు రాజకీయాలకు తావు లేకుండా రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు కలిసికట్టుగా పనిచేయాలని స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పిలుపునిచ్చారు. త్వరలో జరగనున్న ఎన్నికల నేపథ్యంలో మండల కేంద్రంలోని వినాయక ఫంక్షన్ హాల్‌లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల మండల స్థాయి సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల రిజర్వేషన్లు ప్రకటించిన క్రమంలో ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిత్యం ప్రజలలో ఉండే వారిని అభ్యర్థులుగా ఎంచుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. గ్రూపు రాజకీయాలకు తెరలేపి పార్టీ ప్రతిష్టను దిగజారిస్తే సహించేది లేదని పార్టీ నాయకులను కార్యకర్తలను హెచ్చరించారు. అందరూ కలిసికట్టుగా పని చేసి విజయం వైపు పయనించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులతో పాటు, మండల స్థాయి పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కోరం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా దసరా వేడుకలు

**-అలరించిన జబర్దస్త్ టీం హాస్యం**
**-ముఖ్యఅతిథిగా రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**









ఇల్లందు ఆర్‌సి, సూర్య (మేజర్‌న్యూస్)-ఇల్లందు పట్టణ ప్రజలకు ఆహ్లాదంతో పాటు ఆనందం కలిగించిన దసరా వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. స్థానిక జెకె కాలనీ సింగరేణి కాలరీస్ హై స్కూల్ గ్రౌండ్‌లో ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆధ్వర్యంలో జరిగిన దసరా వేడుకలకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర గృహ నిర్మాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. పట్టణంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దేవతామూర్తులు కొలువై ఉన్న శావలు భక్తుల కు కనువిందు చేశాయి. నెంబర్ 2 బస్తీ, పాత ఇల్లందులపాడు, స్టేషన్ బస్తి, కలసి బస్తి, ఆర్ అండ్ ఆర్ కాలనీ, 24 ఇంక్లైన్,14, 15వ వార్డు, కొత్త బస్టాండ్ తదితర ప్రాంతాల నుండి భాజా భజంత్రీలు, శాస్త్రీయ నృత్యాలతో శావలను జెకె కాలనీ హై స్కూల్ గ్రౌండ్ కు నిర్వాహకులు తరలించారు. అనంతరం శవలన్నీ ఒక వరుస క్రమంలో అమర్చగా భక్తులు వేలాదిగా వచ్చి సందర్శించారు. అదేవిధంగా పట్టణంలోని పురోహితులు అనాదికాలంగా వస్తున్న జమ్మినీ భక్తులకు అందజేశారు. జబర్దస్త్ టీంలోని ఆది బృందం వారు నిర్వహించిన అనేక హాస్య కార్యక్రమాలు ప్రజలను కడుపుబ్బ నవ్వించాయి. అదేవిధంగా పుల్లూరు వారు ఏర్పాటుచేసిన శ్రీ కుసుమ హరినాథ ఆలయాన్ని భక్తులు సందర్శించి నిర్వాహకులు అందజేసిన తీర్థప్రసాదాలను స్వీకరించారు. చిట్టచివరిగా నిర్వాహకులు ఏర్పాటుచేసిన రావణసుధ వధను ప్రజలు ఎంతో ఆసక్తిగా తిలకించారు. ఇల్లందు డి.ఎస్.పి చంద్రబాను, సీఐ తాటిపాముల సురేష్‌ల ఆధ్వర్యంలో ఎలాంటి సంఘటన జరగకుండా గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. జెకె కాలనీ నుండి జగదాంబ సెంటర్ వరకు భారీ వాహనాలు, బస్సులు, లారీలును బైపాస్ రోడ్డు గుండా గాలి మళ్లించారు. ఇల్లందు మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, మడత రమ వెంకట్ గౌడ్,అనసూయ, మున్సిపల్ కమిషనర్ చింత శ్రీకాంత్, డిఈ మురళి, ఏఈ పాష, ఆర్ఐ శ్రీనివాసరావు, సానిటరీ ఇన్స్పెక్టర్ లాలియా, ఏఎంసీ చైర్మన్ బానోతు రాంబాబు, హరిహర క్షేత్రం పాలకవర్గ చైర్మన్ గందే సదానందం, ఐఎన్టీయూసీ ఇల్లందు బ్రాంచ్ ఉపాధ్యక్షులు జే వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పులి సైదులు, పార్టీ నాయకులు మడుగు సాంబమూర్తి, బోళ్ల సూర్యం, సుదర్శన్ కోరి, జాఫర్ పాల్గొన్నారు.

# పెద్దమ్మగుడిలో సామూహిక శ్రీ సత్యనారాయణస్వామి వ్రతం

**-వైభవంగా అన్నదాన కార్యక్రమం**



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)-మండలపరిధిలోని కేశవాపురం, జగన్నాథపురం గ్రామంలో వెలసియున్న శ్రీకనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మగుడి)లో సెప్టెంబర్ 22 నుండి ప్రారంభమైన శ్రీ దేవిశరన్నవరాత్సవాలు గురువారంతో ముగిశాయి. ఈ ఉత్సవాల్లో వివిధ రకాల హెూమాలు, జపములు, అభిషేకములు, పూజలు శాస్త్రోక్తరంగా నిర్వహించారు. ఉత్సవాలలో భాగంగా శుక్రవారం దేవస్థాన ఆవరణలో “సామూహిక శ్రీరమాసహిత సత్యనారాయణస్వామి వ్రతం” దేవస్థాన అర్చకులచే నిర్వహించబడినవి. ఈ పూజలో భక్తులు పాల్గొని పూజలు నిర్వహించుకున్నారు. సత్యనారాయణస్వామి వ్రతం అనంతరం అమ్మవారి భక్తులు నూర్యదేవర రజనీకాంత్, నిహారిక, బాదర్ల బాపూజీ, కృష్ణవేణి, శ్రీ దుర్గా జిరాక్స్, శ్రీ హైటెక్ థర్మల్ కన్స్ట్రక్షన్స్ వారి సహకారంతో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో వేలాదిమంది భక్తులు అన్నప్రసాదామును స్వీకరించారు. శుక్రవారం సందర్భంగా అమ్మవారికి పంచామృతములతో వైభవముగా అభిషేకము నిర్వహించారు. ముందుగా మేళతాళాలతో దేవస్థాన అర్చకులు, భక్తులు జన్మస్థలం వద్ద ఉన్న అమ్మవారికి పంచామృతాలు, పసుపు, కుంకుమ, గాజులు, హారతి సమర్పించి అనంతరం దేవాలయంలోని అమ్మవారి మూలవిరాటు పంచామృతాలతో అభిషేకం అనంతరం పంచ హారతులు, నివేదన, నీరాజన మంత్రపుష్పం తదితర పూజలు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి, దేవస్థాన ధర్మకర్తల మండలి వారు, అధికసంఖ్యలో భక్తులు, సిబ్బంది పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో విజయదశమి పండుగ వేడుకలు

**-ప్రత్యేక పూజల్లో పాల్గొన్న భక్తులు**
**-భక్తుల కొరకు మహా అన్న ప్రసాద వితరణ**
**-కోలాటం,డీజే పాటల నడుమ దుర్గాదేవి అమ్మవారి ఊరేగింపు**



జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) - మండలంలోని పలు గ్రామాలలో గురువారం విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని గ్రామాల ప్రధాన ఆలయాలు,మండపాల్లో గత తొమ్మిది రోజుల నుంచి వివిధ రూపాల్లో విశేష పూజలు అందుకున్న అమ్మవారి విగ్రహాన్ని విజయదశమి రోజున ప్రత్యేకంగా





అలంకరించారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తుల కొరకు మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం గ్రామాల్లోని వీధుల్లో దుర్గాదేవి అమ్మవారి ప్రతిమను కోలాటాలు డీజే పాటల నడుమ ఊరేగించారు. అనంతరం అమ్మవారి విగ్రహ నిమజ్జన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మండల జడ్.పి.టి.సి. సీటు మాదిగలకే కేటాయించాలి

**- మోదుగు జోగారావు**



చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్) - మండలంలోని బాబు క్యాంప్ లో శుక్రవారం జరిగిన ముఖ్యనాయకుల సమావేశంలో మాదిగ జే.ఏ. సి.రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోదుగు జోగారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అతి ఎక్కువ జనాభా కలిగిన మాదిగల ఓట్లతో రాజకీయ అధికారం అనుభవిస్తున్న అన్ని రాజకీయ పార్టీలు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో యస్.సి.లకు రిజర్వేషన్ కల్పించిన చుంచుపల్లి మండల జడ్.పి.టి.సి.స్థానానికి మాదిగ అభ్యర్థులకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేసినారు. లేకపోతే మాదిగల నుంచి ఒకరిని స్వతంత్ర అభ్యర్థిగా నిలబెట్టుకొని అన్ని మాదిగ సంఘాలు, కలిసి వచ్చే సంఘాలను కలుపుకొని ఐక్య కార్యాచరణకమిటీ వేసుకొని మాదిగ అభ్యర్థి గెలుపు కోసం పోరాడతామని తెలిపారు. ఈ సమావేశంలో జి. శ్రీనివాస్, కే.కుమార్, పి.భాస్కర్, యన్.నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ఆయుధ పూజలు





**ఖమ్మం (సూర్య బ్యూరో):** ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని పోలీసు కమిషనర్ సునీల్ దత్ ఆకాంక్షించారు. గురువారం జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీసు కమిషనర్ ఆయుధ పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భ ంగా పోలీసు కమిషనర్ మాట్లా డుతూ విజయాన్ని చేకూర్చే విజ యదశమి పర్వదినాని పురస్కా రించుకొని జిల్లాలో శాంతి భద్రతల సమస్యలు తలెత్తకు ండా ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని, పోలీసుల గౌరవం, కీర్తిప్రతిష్టలు పెంపొందించాలని ఆకాంక్షించారు. శక్తికి ప్రతీకగా నిలిచే దుర్గామాత సమక్షంలో ప్రతి ఆయుధానికి ఎంతో శక్తి కలిగి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (ఆడ్మిన్) రామానుజం, అడిషనల్ డీసీపి(ఏఆర్) కుమారస్వామి, SB ACP మహేష్, ARACP సుశీల్ సింగ్, RI లు కామరాజు, శ్రీశైలం, సురేష్, సాంబ శివరావు,నాగుల్ మీరా, సిఐ రామకృష్ణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జాతిపిత మహాత్మా గాంధీ కి నివాళులు




**వైరా సూర్య ఆర్ సి (మురళి) :-** వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక గాంధీచౌక్ లో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి లయన్స్ క్లబ్ అధ్యక్షులు వై బుచ్చి రామారావు జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు పూలమాలలు వేసి ఘన నివాళులు అందించారు. సత్యం అహింసా ఆయుధాలుగా భారతదేశ స్వతంత్ర పోరాటానికి నాయకత్వం వహించి స్వదేశీ మంత్రంతో ఉప్పు సత్యాగ్రహంతో బ్రిటిష్ వారి కబంధస్థాల నుంచి మన దేశానికి స్వాతంత్రం తెచ్చిన ప్రముఖులు అగ్ర గన్యులు జాతిపిత మహాత్మా గాంధీ అన్నారు ఈ కార్యక్రమంలో క్లబ్బు సెక్రెటరీ చెరుకూరి శ్రీనివాసరావు కోశాధికారి గద్దె నీరజ కొల్లా రాంబాబు నంబూరు రామారావు తదితరులు పాల్గొన్నారు

## వైరా మహాలక్ష్మి అమ్మవారి దేవాలయానికి బంగారం, నగదు బహుకరణ
### డాక్టర్ ఓర్సు, వెంకటేశ్వర్లు తైవశ్రీ దంపతులు



**వైరా సూర్య ఆర్ సి (మురళి) :-** ఖమ్మం జిల్లా వైరా మున్సిపాలిటీ పరిధిలోని రెండో వార్డ్ నందు మహాలక్ష్మి అమ్మవారి దేవాలయం నందు, డాక్టర్ ఓర్సు వెంకటే శ్వర్లు, తైవశ్రీ దంపతుల ఆధ్వర్య ంలోని సుమారు రెండు లక్షల 50 వేల రూపాయలు విలువ చేసే బంగారం అమ్మవారి దేవాలయానికి ఆలయ కమిటీ చైర్మన్ వేముల శివకృష్ణ ఆధ్వర్యంలో అందజేసినట్లు వారు పేర్కొన్నారు.

ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ మహాలక్ష్మి అమ్మవారి దేవాలయం లో అమ్మవారిని కోరుకున్న కోరికలు నెరవేరుతున్నాయని .దీనిలో భాగం గానే అమ్మవారికి రెండు లక్షల 50 వేల రూపాయలు విలువచేసే బంగారం దానితోపాటుగా కొంత నగదు గుడి నిర్వాహ కులకు అందుచేయడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలోని మహాలక్ష్మి అమ్మవారి దేవాలయం ఆలయ చైర్మన్ వేముల శివకృష్ణ ,ఆలయ అర్చకులు రాజశేఖర్, రాము, బాలయ్య, ఆంజనేయులు, ఏడుకొండలు, తిరుపతి శ్రీనివాసరావు,ఓర్సు శ్రీను, తిరుపతిరావు,తురక చిన్న రాములు, పల్లపు రాంబాబు, శ్రీరాములు, రాజు, కృష్ణ, భక్తులు ,మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## గోపా ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు గౌడ్ జన్మదిన వేడుకలు

-వైద్య సేవలతో పాటు పేదలకు అండగా నిలుస్తూ అనేక సేవా కార్యక్రమాలు చేపట్టిన సేవామూర్తి

- డాక్టర్ కేశగాని రాజశేఖర్ గౌడ్

-గౌడ సామాజిక వర్గం లో ఒక బలమైన వ్యక్తిగా పలు సేవా కార్యక్రమాలను చేస్తూ అందరి మన్నల పొందిన వ్యక్తి డాక్టర్ శ్రీనివాస్-కత్తి నెహ్రూ గౌడ్







**ఖమ్మం సూర్య వైద్య విభాగం:** నగరంలోని ప్రముఖ వైద్య నిపుణుడు, సేవామూర్తి డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు గోపా ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. కార్యక్రమానికి గౌడ సామాజిక వర్గ ప్రముఖులు, బీసీ సంఘ ప్రతినిధులు, పలు సేవా సంస్థల నాయకులు పెద్ద ఎత్తున హాజరై వేడుకను మరింత విశిష్టంగా చేసారు. ఈ సందర్భంగా పలువురు ప్రసంగిస్తూ, డాక్టర్ శ్రీనివాసరావు ప్రజా సేవలో ఎల్లప్పుడూ ముందుండే వ్యక్తి అని కొనియాడారు. వైద్య రంగంలో అనేకమందికి సాయం చేస్తూ, ఆపదలో ఎవరు తన ఇంటి తలుపు తట్టినా సహాయం అందించడానికి సిద్ధంగా ఉంటారని పేర్కొన్నారు. గోపా అధ్యక్షునిగా పేద విద్యార్థులకు సహాయ సహకారాలు అందించడం, లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షునిగా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ప్రజల్లో విశేషమైన మన్ననలు పొందుతున్నారని వివరించారు. గౌడ వర్గంలో పెద్దన్న పాత్రను పోషిస్తూ అందరినీ కలుపుకుపోతూ, బీసీ ఐక్యతను కాపాడే దిశగా కృషి చేస్తున్నారని అభిప్రాయపడ్డారు. బీసీలలో బలమైన వ్యక్తిగా నిలిచి, ఐక్యతకు ప్రతీకగా ఎదుగుతున్నారని ప్రశంసించారు. రానున్న రోజుల్లో బీసీ వర్గానికి ఒక శక్తివంతమైన నాయకుడిగా ఎదిగి మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. డాక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ, ప్రజా సేవలో ముందుండే మనిషి శ్రీనివాసరావు గౌడ్ అని అభివర్ణించారు.

డాక్టర్ పరికెల రాము గౌడ్ ఆయనను గౌడ సమా జంలో పెద్దన్నగా పేర్కొ న్నారు. కత్తి నెహ్రూ బీసీలలో బలమైన వ్యక్తిగా, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తున్నారని అన్నారు. డాక్టర్ గోపగాని సురేందర్ ఆపదలో ఆపద్బాంధవుడిగా నిలిచే వ్యక్తి అని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో తోడేటి దుర్గాప్రసాద్ గౌడ్ టేకుమట్ల హుస్సేన్ ,గోపా %EC% మెంబర్స్ బొల్లికొండ దర్గయ్య గౌడ్,డాక్టర్ పోట్లపల్లి కిషోర్ గౌడ్,డాక్టర్ జడల రణధీర్ గౌడ్, బొలగాని వీరభద్రం, జలగం వేంకటేశ్వర్లు గౌడ్, కోనకండ్ల వాసు గౌడ్,డాక్టర్ కత్తి రాహుల్ గౌడ్, కొండా వేంకటేశ్వర్లు గౌడ్, దొనికిని శ్రీనివాసరావు గౌడ్,గంధం సుధాకర్ గౌడ్ మరియు తదితరులు పాల్గొన్నారు

## ఆర్యవైశ్య కార్పొరేషన్ ఆధ్వర్యంలో అంబరాన్ని అంటిన బతుకమ్మ సంబరాలు

**-బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్**







**వైరా సూర్య ఆర్సి (మురళి) ః-** వైరా లో శ్రీ కోదండ రామస్వామి దేవాలయంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఆర్యవైశ్య ప్రముఖులు గ్రంధి ప్రవీణ్ కుమార్ సారధ్యంలో బతుకమ్మ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు ,శ్రీ కోదండ రామస్వామి దేవాల యంలో పెద్ద ఎత్తున మహిళలు ఈ బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు , మహిళలు పాటలతో ఆడి పాడి కోలాటాలతో సందడి చేశారు . ఈ కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు మాలోత్ రాందాసు నాయక్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. బహుమతులు అందించిన అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ఒక నిర్వచనం అని ఆడబిడ్డల తొమ్మిది రోజు ఆడి పాడి ఎంత భక్తిశ్రద్ధలతో గౌరమ్మను పూజిస్తారని తెలిపారు విజయదశమి పండుగ అనేది భక్తి శ్రద్ధలతో ప్రజలు జరుపుకునే అత్యంత ముఖ్యమైన పండుగ నవరాత్రులని భక్తులకు దుర్గాదేవి యొక్క తొమ్మిది రూపాలలో ఎంతో భక్తిశ్రద్ధలతో పూజిస్తారని ఇది ధర్మం యొక్క ఆదిపత్యాన్ని చెడిపోయి మంచి విజయాన్ని సూచిస్తుందని విజయదశమి పండుగ సందర్భంగా ఆ కనకదుర్గమ్మ ఆశీస్సులు కోదండరామస్వామి దీవెనలు ఎల్లవేళలా అన్ని వర్గాల ప్రజలకు ఉండాలని అన్నారు. అనంతరం సద్దుల బతుకమ్మ సంబరాల్లో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఆడుతున్న బతకమ్మ ఆటల్లో పాల్గొని వారితో కలిసి కోలాటం ఆడుతూ పాడుతూ సందడి చేశారు అనంతరం విజయదశమి పర్వదిన సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సద్దుల బతుకమ్మ వేడుకల నిర్వాహకులు గ్రంధి ప్రవీణ్ కుమార్ ను రాందాస్ నాయక అభినందించారు. ఈ విజయ దశమి అందరి జీవితాల్లో ఆనందం నింపాలని విజయాలను అందించాలని ఆకాంక్షించారు. అనంతరం గ్రంధి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో నవ రాత్రుల కమిటీ సభ్యులు మిట్టపల్లి శ్రీనివాసరావు దాతల ద్వారా కన్సోలేషన్ బహుమతులను గుడిపూడి లీలావతి కొనతం గీత బొడ్డు వరలక్ష్మి జాలాది ఉమా బొగ్గుల నాగమణి కి అందజేశారు. ఉత్తమ బతుకమ్మల మొదటి బహుమతి శీలం అఖిల భవాని రూ 5116 లను షీల్డ్ అందుకున్నారు ద్వితీయ బహుమతి బొగ్గుల భాగ్యలక్ష్మి రూ 3116 లను షీల్డ్ ను తృతీయ బహుమతి రూ 2116లు షీల్డ్ ను కొప్పు రావూరి ఝాన్సీ ఎమ్మెల్యే రాందాస్ నాయక్ రాష్ట్ర పీసీసీ కార్యదర్శి కట్ల రంగారావు మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీల వెంకట నర్సిరెడ్డి మిట్టపల్లి నాగి అందించారు. బతుకమ్మ పోటీల సెలక్షన్ కమిటీ సభ్యులు మిట్టపల్లి రాఘవరావు కొనతం ఉమా శంకర్రావు దొడ్డ వరప్రసాద్ రావు అనుమోలు భాస్కరరావు తాటికొండ రాము లగడపాటి కృష్ణమోహన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ వైభవం అధ్యక్షులు రాయల నాగేశ్వరరావు కోశాధికారి మైలవరపు శ్రీనివాసరావు మిట్టపల్లి వెంకటరమణ మిట్టపల్లి శివ నాగభూషణం బండారి కృష్ణారావు తాటిపల్లి శ్రీనివాసరావు గ్రంధి పద్మ మిట్టపల్లి మంజుల పాల్గొన్నారు.

## నేడే పూర్ణహుతి బంగారు ముక్కుపుడక లక్ష్మీదేవి రూపు వేలం



**వైరా సూర్య ఆర్ సి (మురళి) :-** వైరాలోని శ్రీ షిరిడి సాయి మందిరంలో 11 రోజులు అమ్మవారు పూజలు అందుకున్నారు ఈరోజు ఉదయం 9 గంటలకు పూర్ణాహుతి కార్యక్రమం జరిపిన అనంతరం 11 రోజులు అమ్మవారు ధరించిన బంగారు ముక్కుపుడక బంగారు లక్ష్మీదేవి రూపును వేలం నిర్ణయించబడుతున్నట్లు మందిర కోశాధికారి లగడపాటి బోస్ ఒక ప్రకటనలో తెలిపారు అనంతరం మధ్యాహ్నం రెండు గంటలకు అమ్మవారి శోభాయాత్ర అంగరంగ వైభవంగా జరుగుతుందని కావున భక్తులందరూ ఈ శోభాయాత్రలో పాల్గొని అమ్మవారి కృపా కటాక్షములు పొంది తీర్థ ప్రసాదాలు స్వీకరించవలసిందిగా ఆయన తెలిపారు

# సింగరేణి కాలనీలో ఘనంగా దసరా ఉత్సవాలు..

**- కాలనీ పోచమ్మ తల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు.**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
స్థానిక సత్తుపల్లి పట్టణం లోని పి.వి.ఎన్ సింగరేణి కాలనీలో ఘనంగా దసరా ఉత్సవాల నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు తెలియపరిచే అతిపెద్ద పండుగ బతుకమ్మ , విజయదశమి ( దసరా ) అని కాలనీవాసులు కాలనీలో కొలువైన పోచమ్మ తల్లి దేవాలయంలో కాలనీ కుటుంబ సభ్యులందరూ పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.చెడు పై మంచి సాధించిన విజయానికి ప్రతీక విజయదశమి అని దుర్గమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లప్పుడు మా కాలనీ కుటుంబ సభ్యుల పై ఉండాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారులు , యూనియన్ ప్రతినిధులు , ఉద్యోగులు , కాలనీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ షిరిడి సాయి మందిరంలో దుర్గామాతకు జమ్మి చెట్టుకు భక్తులు సెమీ పూజలు..

**సూర్య మేజర్ న్యూస్ వైరా టౌన్:-**





లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మందిర కమిటీ నిర్వాహకులు లయన్స్ క్లబ్ ప్రతినిధులు రావణ దహనం కార్యక్రమం చేప ట్టారు ఈ సందర్భంగా కమిటీ నిర్వా హకులు మాట్లాడుతూ దసరా పర్వదినం రోజున దుర్గా మాతకు పూజలు నిర్వహించి జమ్మి చెట్టుకు సెమీ పూజలు పాలపిట్ట దర్శనం నిర్వహించడం మంచి శుభ పరిణామం అని అన్నారు భక్తులందరికీ మంచి శుభ ఫలితాలు అందాలని దుర్గామాత ఆశీస్సులు పొందాలని కోరారు ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ క్లబ్ ప్రతినిధులు నంబూరు రామారావు కమిటీ నిర్వాహ కులు పొడపాటి నాగేశ్వరరావు లగడపాటి బోసు క్లబ్ అధ్యక్షులు బుచ్చి రామారావు మాదినేని సునీత భక్తులు పాల్గొన్నారు

## పెట్రోలియం, సహజ వాయువు స్టాండింగ్ కమిటీ సభ్యుడిగా 'వద్దిరాజు' మరోసారి ఎన్నిక



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీల నియామక ప్రక్రియలో భాగంగా.. రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మరోసారి పెట్రోలియం మరియు సహజ వాయువు స్టాండింగ్ కమిటీ సభ్యుడిగా ఎన్నికయ్యారు. ఈ మేరకు లోక్ సభ డిప్యూటీ సెకెరట్రి సుజయ్ కుమార్ శుక్రవారం నియామాక ఉత్తర్వులు జారీ చేశారు. మొత్తం 31 మంది సభ్యులు గల ఈ కమిటీలో లోక్ సభ నుంచి 21 మంది, రాజ్యసభ నుంచి 10 మంది ఎంపీలు ప్రాతినిద్యం వహిస్తారు.
ప్రతి రెండేళ్లకోసారి నియామాకం అయ్యే ఈ కమిటీకి రవిచంద్ర వరుసగా మూడోసారి సభ్యుడిగా ఎన్నికయ్యారు. ఈ దఫా పెట్రోలియం మరియు సహజ వాయువు స్టాండింగ్ కమిటీకి చైర్మన్ గా లోక్ సభ ఎంపీ సునీల్ దత్తాత్రేయ తట్కరే కొత్తగా ఎన్నికయ్యారు.

# అంబరాన్ని అంటిన బతుకమ్మ సంబరాలు











**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....**
దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పెనుబల్లి మండలంలో ఘనంగా నిర్వహించారు. పెనుబల్లి మండలంలోని గ్రామాలలో ఏర్పాటుచేసిన దుర్గామాత అమ్మవారు పది అవతారాలలో భక్తులకు దర్శనమిచ్చింది. అమ్మవారు నవరాత్రుల్లో ప్రత్యేక పూజలను అందుకుంది. మహిళలు, యువతలు తిరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి ఆడి పాడి బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించి బతుకమ్మలను కోలాటాల నృత్యాలతో ఊరేగింపుగా గంగా నిమజ్జనం కావించారు. గంగాదేవి పాడు గ్రామంలో బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభోగంగా నిర్వహించారు. గ్రామంలో ఏర్పాటుచేసిన రెండు అమ్మవారి మండపాలలో ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. కనగాల బ్రదర్స్ ఆధ్వర్యంలో మహిళలు ఏకరూప దుస్తులలో కోలాటాలు, అమ్మ వారి గేయాలకు సాంప్రదాయ నృత్యాలు చేసి అలరించారు. బానోతు జగన్ ఏర్పాటు చేసిన అమ్మవారి మందిరం ఏర్పాట్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కోదాడ భజన బృందం వారిచే అమ్మవారి భజన కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాలతో శరన్నవరాత్రి ఉత్స వాలను ఘనంగా జరిపారు. అలాగే పెనుబల్లి కోదండ రామాలయం, తూర్పు బజార్, వి ఎం బంజర్ రాజ సాయి మందిరం, వంగ సుబ్బయ్య గారి వీధి, బాలు స్వామి కృష్ణ మందిరం, ఆర్యవైశ్య కళ్యాణ మండపం, హనుమాన్ నగర్, బీసీ కాలనీ, ఎంప్లాయిస్ కాలనీ లలో హెూమాలు, కుంకుమ పూజలు, సరస్వతీ ప్రత్యేక పూజలు చేశారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించి బతుకమ్మలను పేర్చి ఆడి పాడి గంగమ్మ వడికి బతుకమ్మలను చేర్చారు.

# ఆర్యవైశ్య కార్పొరేషన్ ఆధ్వర్యంలో అంబరాన్ని అంటిన బతుకమ్మ సంబరాలు

**-బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్**

**సూర్య మేజర్ న్యూస్ వైరా టౌన్:-**





వైరా లో శ్రీ కోదండ రామస్వామి దేవాలయంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఆర్యవైశ్య ప్రముఖులు గ్రంధి ప్రవీణ్ కుమార్ సారధ్యంలో బతుకమ్మ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు ,శ్రీ కోదండ రామస్వామి దేవాలయంలో పెద్ద ఎత్తున మహిళలు ఈ బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు , మహిళలు పాటలతో ఆడి పాడి కోలాటాలతో సందడి చేశారు . ఈ కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు మాలోత్ రాందాసు నాయక్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. బహుమతులు అందించిన అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ఒక నిర్వచనం అని ఆడబిడ్డల తొమ్మిది రోజు ఆడి పాడి ఎంత భక్తిశ్రద్ధలతో గౌరమ్మను పూజిస్తారని తెలిపారు విజయదశమి పండుగ అనేది భక్తి శ్రద్ధలతో ప్రజలు జరుపుకునే అత్యంత ముఖ్యమైన పండుగ నవరాత్రులని భక్తులకు దుర్గాదేవి యొక్క తొమ్మిది రూపాలలో ఎంతో భక్తిశ్రద్ధలతో పూజిస్తారని ఇది ధర్మం యొక్క ఆదిపత్యాన్ని చెడిపోయి మంచి విజయాన్ని సూచిస్తుందని విజయదశమి పండుగ సందర్భంగా ఆ కనకదుర్గమ్మ ఆశీస్సులు కోదండరామస్వామి దీవెనలు ఎల్లవేళలా అన్ని వర్గాల ప్రజలకు ఉండాలని అన్నారు. అనంతరం సద్దుల బతుకమ్మ సంబరాల్లో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఆడుతున్న బతకమ్మ ఆటల్లో పాల్గొని వారితో కలిసి కోలాటం ఆడుతూ పాడుతూ సందడి చేశారు అనంతరం విజయదశమి పర్వదిన సందర్భంగా ప్రజలందరికీ శు భాకాంక్షలు తెలియజేశారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సద్దుల బతుకమ్మ వేడుకల నిర్వాహకులు గ్రంధి ప్రవీణ్ కుమార్ ను రాందాస్ నాయక అభినందించారు. ఈ విజయదశమి అందరి జీవితాల్లో ఆనందం నింపాలని విజయాలను అందిం చాలని ఆకాంక్షించారు. అనం తరం గ్రంధి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో నవ రాత్రుల కమిటీ సభ్యులు మిట్టపల్లి శ్రీనివాసరావు దాతల ద్వారా కన్సోలేషన్ బహుమతులను గుడిపూడి లీలావతి కొనతం గీత బొడ్డు వరలక్ష్మి జాలాది ఉమా బొగ్గుల నాగమణి కి అందజేశారు. ఉత్తమ బతుకమ్మల మొదటి బహుమతి శీలం అఖిల భవాని రూ 5116 లను షీల్డ్ అందుకున్నారు ద్వితీయ బహుమతి బొగ్గుల భాగ్యలక్ష్మి రూ 3116 లను షీల్డ్ ను తృతీయ బహుమతి రూ 2116లు షీల్డ్ ను కొప్పు రావూరి ఝాన్సీ ఎమ్మెల్యే రాందాస్ నాయక్ రాష్ట్ర పీసీసీ కార్యదర్శి కట్ల రంగారావు మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీల వెంకట నర్సిరెడ్డి మిట్టపల్లి నాగి అందించారు. బతుకమ్మ పోటీల సెలక్షన్ కమిటీ సభ్యులు మిట్టపల్లి రాఘవరావు కొనతం ఉమా శంకర్రావు దొడ్డ వరప్రసాద్ రావు అనుమోలు భాస్కరరావు తాటికొండ రాము లగడపాటి కృష్ణమోహన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ వైభవం అధ్యక్షులు రాయల నాగేశ్వరరావు కోశాధికారి మైలవరపు శ్రీనివాసరావు మిట్టపల్లి వెంకటరమణ మిట్టపల్లి శివ నాగభూషణం బండారి కృష్ణారావు తాటిపల్లి శ్రీనివాసరావు గ్రంధి పద్మ మిట్టపల్లి మంజుల తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షురాలిగా గట్టు కరుణ

**ఖమ్మం (సూర్య బ్యూరో):**
తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షురాలిగా గట్టు కరుణ నియమితులయ్యారు. తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తన జాగృతి రాష్ట్ర కమిటిని, జిల్లా కమిటీలు అనుబంధ కమిటీలను శుక్రవారం ప్రకటించారు. గతంలో జిల్లా మహిళా అధ్యక్షురాలుగా పలు సేవా కార్యక్రమాలలో గట్టు కరుణ చురుకుగా పాల్గొని జాగృతి బలోపేతానికి కృషి చేశారు. అందుకే కరుణ కు జిల్లా అధ్యక్ష పదవి దక్కింది. బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ కోసం



పోరాడుతున్న కవిత...కరుణ చేసిన కృషిని గుర్తించి బీసీ బిడ్డనైన ఆమెకు జిల్లా అధ్యక్ష పదవిని కట్టబెట్టారు. ఈ సందర్భంగా కరుణ మాట్లాడుతూ తన మీద నమ్మకంతో పదవిని ఇచ్చిన కవితక్కకు కృతజ్ఞతలు తెలిపారు.. జాగృతి బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు గట్టు కరుణకు జి.సుందర్, డాక్టర్ యం యస్ చిన్ని, వసంత్, యం స్వరూపరాణి, అరుణ శ్రీ, ఆశా జ్యోతితో పాటు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

# కల్లూరు డీఎస్పీ ఫంక్షన్ హాల్లో బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల సన్నాహక సమావేశంలో ప్రసంగిస్తున్న మాజీ శాసనసభ్యులు సండ్ర

**-బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల సమావేశంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు**

**-స్థానిక ఎన్నికల సమరంలో బి ఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలి**





**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ అక్టోబర్ 3 :**

స్థానిక ఎన్నికల సమయంలో గెలుపే ధ్యేయంగా బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు సత్తా చాటాలని సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ప్రజలకు పిలుపు నిచ్చారు శుక్రవారం స్థానిక ఎన్నికల సమరం పై బి.ఆర్.ఎస్ పార్టీ సన్నాహక సమావేశం జరిగింది ఈ సందర్భంగా సండ్ర ప్రసంగిస్తూ ఎన్నికల్లో బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థులు విజయం పై పార్టీ క్యాడర్కు ఆయన దిశ నిర్దేశం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయలేదని తీవ్రంగా విమర్శించారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక అన్ని వర్గాల ప్రజా సంక్షేమాన్ని విస్మరించిందని అన్నారు బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ పాలనలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా యూరియా అందించగా కాంగ్రెస్ పార్టీ పాలనలో యూరియా అంధక కష్టాల పాలవుతున్నారని ఆయన ఆరోపించారు పోలీసులు రక్షణతో రైతులకు యూరియా పంపిణీ చేయాల్సిన పరిస్థితి కాంగ్రెస్ పాలనలో వచ్చిందన్నారు ప్రభుత్వ కార్యాలయాలు కూడా కాంగ్రెస్ పాలకుల అడ్డాగా మార్చుకున్నారని సండ్ర తీవ్ర ంగా ధ్వజమెత్తారు బిఆర్ఎస్ పాలనలో రాజకీ యాలకు అతీతంగా ప్రభుత్వ కార్యాల యాలు పనిచేశాయని అన్నారు ఎన్నికల సమరంలో గ్రామ స్థాయిలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులంతా సమన్వయంతో ఉంటూ అభ్యర్థులను పెంపకం చేసుకోవాలని శ్రేణులకు సూచించారు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై ముద్రించిన ప్ల కార్డులను వెంట బెట్టుకుని ఇంటింటా ప్రచారం చేస్తూ ముందుకు సాగాలని బిఆర్ ఎస్ పార్టీ శ్రేణులకు ఆయన దిశ నిర్దేశం చేశారు ఈ ప్రభుత్వ పాలనలో కాంగ్రెస్ వారి ఆగడాలు ఎక్కువై నాయని ఆరోపించారు గత ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని ఓడించి ప్రజలు బాధపడుతు న్నారని ఆయన అన్నారు మరలా కెసిఆర్ నాయక త్వంలో బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు స్థానిక ఎన్నికల సమరంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పనిచేస్తూ అభ్యర్థులు విజయం సాధించేలా ఐక్యంగా పనిచేయాలని ఆయన కోరారు ఈనెల 10వ తేదీ నాటికి బిఆర్ఎస్ పార్టీ తరఫున అభ్యర్థులు నామినేషన్ వేసేలా సిద్ధం కావాలని సండ్ర కోరారు ఈ సమావేశంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాలెపు రామారావు మాజీ ఎంపీపీ బీరవల్లి రఘు మాజీ జడ్పిటిసి సభ్యులు లక్కినేని రఘు మాజీ జడ్పిటిసి సభ్యులు కట్టా అజయ్ కుమార్ దేవరపల్లి భాస్కరరావు మండల బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు ప్రముఖ న్యూ ప్రతాప్ ల్యాబ్ అధినేత పెదకంటి రామకృష్ణ పెద్ద బోయిన మల్లేశ్వరరావు బోబోలు లక్ష్మణరావు ఎస్.కె కమ్లి కాటేపల్లి రజనీకాంత్ పోట్రు కిరణ్ సిహెచ్ కిరణ్ ఏనుగుల అంజి వివిధ గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అహింస మార్గంతో గాంధీజీ ఆశయాలను సాధిద్దాం

**- ఘనంగా గాంధీ జయంతి వేడుకలు.**






**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

గాంధీ మహాత్ముని ఆశయాలను ఆయన చూపిన అహింస మార్గంలో ముందుకు సాగాలని రచయిత, కవి గోపిశెట్టి వెంకటేశ్వరావు అన్నారు. అక్టోబర్ 2 గాంధీ జయంతి వేడుకను పెనుబల్లి మండలంలో పార్టీలకతీతంగా ఘనంగా నిర్వహించారు. విఎం బంజర్ గ్రామం రింగ్ సెంటర్ లోని గాంధీ విగ్రహం వద్ద మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ గాంధీ మహాత్ముడు అహింసనే ఆయుధంగా అహింసా మార్గంలో భారత దేశ స్వాతంత్రం కోసం ఉద్యమించి భరతమాతకు బ్రిటిష్ పాలకుల సంకెళ్ళను తెంచి స్వాతంత్రం ప్రసాదించాడని కొనియాడారు. అనేక మంది స్వాతంత్ర సమరయోధులు ప్రాణ త్యాగాల ఫలితంగా నేడు భారతీయులందరూ స్వేచ్ఛ వాయువులు పీలుస్తున్నారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పెనుబల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పంది వెంకటేశ్వరరావు, చీకటి రామారావు, జిల్లా అధికార ప్రతినిధి పొట్టపల్లి వెంకటేశ్వరరావు, కాకా వెంకటేశ్వర్లు, మేకతొట్టి కాంతయ్య, ఈడ కమలాకర్, పసుమర్తి విశ్వనాథ్, బానోతు రాధాకృష్ణ, మిట్టపల్లి కిరణ్ కుమార్, రాజ్ కుమార్, అన్నపురెడ్డి శ్రీనివాస్, షేక్ బాషా, గోదా చెన్నారావు, బిజెపి నాయకులు ఈవి రమేష్, ఎమ్మార్పిఎస్ నాయకులు కొలికపోగు వెంకటేశ్వరరావు, కొలికపోగు ప్రభు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**





విజయ దశమి దసరా రోజు ఒక కుటుంబంలో విషాదం మిగిల్చింది. రోడ్డు ప్రమాదంలో కుమారుడు మృతి చెండడంతో దసరా పండుగను ఆనందంగా జరుపుకుంటున్న ఆ కుటుంబం దుఃఖసాగరంలో మునిగిపోయారు. పెనుబల్లి మండల కేంద్రంలోని బిసి కాలనీ మసీద్ రోడ్డు యు టర్న్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో పడిగా సాయి అనే యువకుడు దుర్మరణం చెందాడు. అప్పటివరకు తమతో సరదాగా గడిపిన తమ స్నేహితుడు ప్రమాదంలో మరణించాడని తెలిసి తల్లడిల్లి పోయారు. వివరాల్లోకి వెళితే పెనుబల్లి మండలం విఎం బంజర్ గ్రామానికి చెందిన పడిగా సాయి దసరా సందర్భంగా తన మిత్రులతో కలిసి సరదాగా గడిపి స్నేహితుడి కొత్త బైక్ తో ట్రైల్ డ్రైవింగ్ చేద్దామని మరో స్నేహితుడు సిద్ధార్థ కలిసి కొత్తగూడెం రోడ్డు వైపు వెలుతూ బైక్ అదుపు తప్పి పెనుబల్లి మసీదు వద్ద యు టర్న్ తీసుకుంటున్న టిప్పర్ లారిని ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో సాయి తలకు బలమైన గాయం అయింది. హుటాహుటిన 108 వాహనంలో పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికత్స అనంతరం ఖమ్మం తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందాడు. మరో యువకుడు జల్లరాపు సిద్దార్థ కు కూడా తలకు గాయమవడంతో ఖమ్మం తరలించారు. ఈ ఘటనపై విఎం బంజర్ ఎస్ ఐ కె. వెంకటేష్ కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

# పిఆర్ జెఈ రమేష్‌కి సతీ వియోగం

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....**



పంచాయితీ రాజ్ జెఈ గా విధులు నిర్వర్తిస్తున్న కడారి రమేష్ సతీమణి కడారి శైలజ (45) గురువారం గుండెపోటుతో మృతి చెందింది. గత కొంత కాలంగా ఇతర అనారోగ్య కారణంతో బాధపడుతుంది. మూడు రోజులు క్రితం అశ్వస్తకు గురైన ఆమెను విజయవాడలోని ఓ ప్రవేట్ ఆసుపత్రిలో చికిత్స పొడుతుంది. ఈ క్రమంలో గురువారం ఆకస్మాతుగా గుండెపోటు వచ్చి బ్రెయిన్ డెడ్ అయి మృత్యువాత చెందింది. ఈ విషయం తెలిసిన రాష్ట్ర కాంగ్రెస్ నేత డాక్టర్ మట్టా దయానంద్ శైలజ పార్తివదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. జెఈ రమేష్ పరామర్శించి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. పెనుబల్లి మండల అభివృద్ధి కార్యాలయ సిబ్బంది, సహచర ఉద్యోగులు, శ్రేయోభిలాషులు శైలజ పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. జెఈ రమేష్ ను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మండలంలోని రాజకీయ పార్టీ నాయకులు, ప్రముఖులు సంతాపం తెలియజేసారు. శుక్రవారం సత్తుపల్లి పట్టణంలో ఆమె అంత్యక్రియలు పూర్తి చేశారు.

# అంగరంగ వైభవంగా దసరా సంబురాలు



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలో దసరా సంబరాలు గురు, శుక్రవారాలలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్థానిక శ్రీ వెంకటేశ్వరస్వామి, శ్రీ వేణుగోపాలస్వామి, శ్రీ ఉత్తరేశ్వరస్వామి దేవాలయం, భక్తరామదాసు ధ్యాన మందిరం,శ్రీ భీమేశ్వరస్వామి దేవాలయాల నుంచి ఉత్సవ విగ్రహాలు ఊరేగింపుగా ప్రదర్శన నిర్వహించారు. కోలాటాలు, నృత్యాలు,డప్పు వాయిద్యాలతో అత్యంత వైభవంగా నిర్వహించారు. జమ్మి చెట్టు కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవం ను తిలకించేందుకు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు,మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, వల్లాల రాధాకృష్ణ. రాయపూడి నవీన్,బొడ్డు బొందయ్య,మైశా శంకర్, కడియాల నరేష్,వివిధ దేవాలయాల చైర్మన్లు, పాలకవర్గ సభ్యులు. అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిరాశ,నిస్పృహలతో నిరుద్యోగ బతుకమ్మ

**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-**



ఖమ్మం జిల్లా తల్లాడ మండలం మల్లారం గ్రామంలో గురువారం రాత్రి గ్రామంలోని నిరుద్యోగులందరూ కలిసి నిరాశ, నిస్పృహాలతో నిరుద్యోగ బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రెండు లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇస్తామని చెప్పి నిరుద్యోగులను మోసం చేసి వారి జీవితాలతో చెలగాటమాడు తుందని, ఉద్యోగాలు వస్తాయని నిరుద్యోగులు అందరూ కలిసి గత ప్రభుత్వానికి వ్యతిరేకంగా, కాంగ్రెస్ పార్టీకి అండగా నిలబడితే,ఎటువంటి నోటిఫికేషన్ రాకపోవడంతో ఏళ్ల తరబడి చదువుకొని నిరాశ చెందుతున్నామన్నారు. అనంతరం నిరుద్యోగ బతుకమ్మ పేరుతో బతుకమ్మను పేర్చి,నిరాశ నిస్పృహాలతో మధ్య ఆటపాటలతో బతుకమ్మ ఆట ఆడి తమ నిరసనను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నిరుద్యోగులు దుగ్గిదేవర హరికృష్ణ,తోట వేణు, నాగ శివ, నరేష్ బాబు గ్రామంలోని నిరుద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# విజయదశమి పర్వదినాన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దంపతుల ప్రత్యేక పూజలు







**మధిర, సూర్య మేజర్ న్యూస్ :**
విజయదశమి పర్వదినం సందర్భంగా తెలంగాణా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీసమేతంగా తన సొంత నియోజకవర్గమైన మధిర పట్టణంలోని వేంచేసి యున్నా శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయాన్ని దర్శించుకొన్నారు. ఆలయ ప్రధాన అర్చకుల మార్గదర్శకత్వంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం దంపతులు శమీ పూజలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ, "విజయదశమి అనేది సత్యం మీద అసత్యం సాధించిన విజయం గుర్తుచేసే శుభ పర్వదినమని ఈ పర్వదినం ప్రతి ఇంటికి శాంతి, సౌభాగ్యం, సకల విజయాలను నింపాలని, ప్రజలందరూ ఐక్యంగా, ఆనందంగా, అభివృద్ధి మార్గంలో ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఉప ముఖ్యమంత్రిని ఆలయ అర్చకులు, దేవస్థాన కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు ఘనంగా స్వాగతం పలికారు. అనం తరం రాష్ట్ర ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు.



# ఇల్లందు అభివృద్ధినే లక్ష్యంగా పెట్టుకున్న వెంకట్ గౌడ్

-పట్టువదలని విక్రమార్కునిలా ఆ మూడు పనుల పైనే ఆయన దృష్టి
-దసరా ఉత్సవాల కోసం ఫారెస్ట్ గ్రౌండ్ సాధనే లక్ష్యంగా పెట్టుకున్న వ్యక్తి
-మున్సిపాలిటీ పరిధిలోని ఇండ్లను క్రమబద్ధీకరించే వరకు నిద్రపోరు
-కాలం తీరిన ఓసి స్థలాన్ని ఇల్లు లేని పేదలకు పంచి పెట్టాలన్నదే ఆయన పట్టుదల
-వెంకట్ గౌడ్ వరుస వినతి పత్రాలతో ఆలోచనలో పడ్డ మంత్రి పొంగులేటి




**ఇల్లందు, ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)–**
ఆయన ఆలోచన అంతా ఇల్లందు అభివృద్ధి పైనే ఉంది. దసరా వచ్చిందంటే చాలు పట్టణ ప్రజలందరూ ఎంతో ఆనందంగా ఫారెస్ట్ గ్రౌండ్ లో సంబరాలను జరుపుకునేవారు. అయితే ప్రభుత్వం ఆ స్థలాన్ని న్యాయశాఖ కు అప్పజెప్పడంతో అప్పటినుండి దసరా ఉత్సవాలను అరకొరగా ఉన్న జెకె కాలనీ సింగరేణి హై స్కూల్లో జరుపుకుంటున్నారు. మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ గత ప్రభుత్వంతో ఫారెస్ట్ గ్రౌండ్ స్థలాన్ని ఇవ్వాలని ఎంత మొరపెట్టుకున్నప్పటికీ ఆయన లక్ష్యం నెరవేరలేదు. అయితే తన మాతృ సంస్థ ఆయన కాంగ్రెస్ పార్టీ లో నెరవేరగలదన్న ఆశ ఆయనలో ఎంతగానో ఎదురుచూస్తున్నారు. ఈ విషయమై రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పోలేదు శ్రీనివాస్ రెడ్డి ఇల్లందు ప్రాంతానికి వచ్చినప్పుడల్లా వినతి పత్రాలు అందజేయడమే పనిగా పెట్టుకున్నారు. అంతేకాకుండా ఇటీవల కాలం తీరిన జెకె 5 ఓసి స్థలాన్ని ఇల్లు లేని పేదలకు పంచిపెట్టాలని, అదేవిధంగా ఇల్లందు పట్టణంలోని ఇండ్లను ప్రభుత్వం క్రమబద్ధీకరించి పట్టాల ఇవ్వాలని మంత్రిని అనేకసార్లు కోరారు. మంత్రి శ్రీనివాసరెడ్డి వెంకట్ గౌడ్ సమర్పించిన వినతి పత్రాలకు సానుకూలంగా స్పందిస్తూనే ఉన్నారు. 2014లో ఆనాటి ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య నేతృత్వంలో పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది ప్రభుత్వం నుండి వందలాది కోట్ల రూపాయలను రాబట్టుకున్నామని అంటున్నారు. రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కరుణ కటాక్షాలు ఇల్లందు మున్సిపాలిటీపై ఉంటాయన్న నమ్మకం తనకు ఉందని, అదేవిధంగా శాసనసభ్యులు కోరం కనకయ్య ఆలోచనలకు తగ్గట్టుగా ఇల్లందు పట్టణం అభివృద్ధి చెందుతుందని అన్నారు.



**-వచ్చే దసరా వేడుకలు ఫారెస్ట్ గ్రౌండ్ లోనే..**

వచ్చే దసరా వేడుకలను పట్టణంలోని ఫారెస్ట్ గ్రౌండ్లోనే నిర్వహించడానికి రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహకరిస్తారని ఇల్లందు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మడత వెంకట గౌడ్ స్పష్టం చేశారు. గురువారం రాత్రి స్థానిక సింగరేణి హై స్కూల్ గ్రౌండ్ లో జరిగిన దసరా వేడుకల స్టేజిపై ఆయన మాట్లాడారు. ఫారెస్ట్ గ్రౌండ్ కావాలా... వద్దా అని వెంకట్ గౌడ్ స్టేజిపై గట్టిగా అరవడంతో ప్రజలంతా ఒక్కసారిగా కావాలి.. కావాలి అని ముక్తకంఠంతో దిక్కులు పిక్కటిల్లెలా ధ్వనులు చేశారు. దీన్నిబట్టి పట్టణ ప్రజల చిరకాల కోరిక ఏమిటో అర్థమవుతుంది. ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ఆధ్వర్యంలో జరిగిన దసరా వేడుకలకు వెంకట్ గౌడ్ సతీమణి ఇల్లందు మాజీ మున్సిపల్ చైర్పర్సన్ మడత రమ హాజరయ్యారు.



# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి

-జిల్లా అధ్యక్షుడు రేగ, - కాంగ్రెస్ పాలనలో నియోజకవర్గానికి ఏమాత్రం ప్రయోజనం లేదు ,- మెచ్చా విమర్శ

**అశ్వారావుపేట ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)–**





స్థానిక సంస్థల ఎన్నికల సమరానికి సిద్ధం కావాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రేగ కాంతారావు పిలుపునిచ్చారు. అశ్వారావుపేట మండలం, ఆసుపాక గ్రామంలో బిఆం ఎస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రేగ కాంతారావు, అశ్వారావుపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా రేగ మాట్లాడుతూ కెసిఆర్ పరిపాలనలో రాష్ట్రం శోభాయమానంగా ఉండగా, కాంగ్రెస్ పరిపాలనలో అధ్వాన స్థితికి చేరింది. గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కష్టపడాలన్నారు. అనంతరం మెచ్చా నాగేశ్వరరావు మాట్లాడుతూ మనం చేసిన అభివృద్ధే మనల్ని గెలిపిస్తుందన్నారు. గత 22 నెలల్లో అశ్వారావుపేట నియోజకవర్గానికి కాంగ్రెస్ ఏమాత్రం ఉపయోగపడలేదని విమర్శించారు. అనంతరం పెంబుల ప్రసాద్ కుమారుడు సాయి వర్ధన్ ఎంబీబీఎస్ సీటు సాధించినందుకు రేగ కాంతారావు, మెచ్చా నాగేశ్వరరావు శాలువాతో సత్కరించారు. సభలో మండల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# నిశ్చితార్థ వేడుకలో పాల్గొన్న ఆరెం రామయ్య దంపతులు

**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)–**



మండలంలోని ఆర్యవైశ్య కల్యాణ మండపంలో అరబోయిన కృష్ణ ప్రసాద్( కెపి) కుమార్తె నిశ్చితార్థ వేడుకకు వైరా నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ నాయకులు ఆరెం రామయ్య,ఏన్కూర్ మాజీ ఎంపీపీ ఆరెం వరలక్ష్మి దంపతులు హాజరైయ్యారు.నిశ్చితార్థవేడుకలో పాల్గొని నవ దంపతులు సరిత శ్రీరామ్ లను ఆశీర్వదించారు.

# శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకారంలో శ్రీశ్రీశ్రీ మారెమ్మ వారు

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ అక్టోబర్ 2 :**



మున్సిపాలిటీ పరిధి ఎన్ఎస్పీ క్రాస్ రోడ్ తిరువూరు వెళ్లే రోడ్డులో గల ప్రముఖ శ్రీశ్రీశ్రీ మరెమ్మ అమ్మవారు రూపంలో శ్రీ రాజ రాజేశ్వరి దేవి దర్శనమిస్తున్నారు అందులో భాగంగా ఆలయ అర్చకులు వేదమంత్రాలు నడుమ శ్రీధర్ గ్రామాల నుండి వస్తున్న మహిళ భక్తులకు అమ్మ వారి ఆశీస్సులు ఉండాలని ఆలయ అర్చకులు ఆ మారెమ్మ అమ్మవారిని వేడుకున్నారు అలానే కాకుండా ఈరోజు కు 11 రోజు కాబట్టి మారెమ్మ అమ్మవారి సన్నిధికి వారి మొక్కులు నెరవేర్చుకొనుటకు వివిధ మండలాల నుండి వివిధ గ్రామాల నుండి అనేకమైన టు వీలర్ బైక్లతో కార్లతో....లారీ.... వివిధ రకాలైన వాహనాలతో భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకొని.... వాహన పూజ చేయించుకొని వెళ్లినారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మ కర్తలు మేచర్ల. నాగమల్లేశ్వరరావు మాణిక్యమ్మ దంపతులు వివిధ గ్రామాల మహిళా భక్తులు ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరులో ఘనంగా దసరా సంబరాలు

**-అందరిని ఆకట్టుకున్న రామ్ లీల**
**-కిక్కిరిసిన భద్రాద్రి స్టేడియం**










మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)- దసరా ఉత్సవాల సందర్భంగా మణుగూరు పివి కాలనీ లోని భద్రాద్రి స్టేడియం జన సందోహతంతో నిండింది. మణుగూరు ఏరియా ఫైన్ ఆర్ట్స్ అసోసియేషన్ వారి సౌజన్యంతో గురువారం రాత్రి దసరా మహోత్సవం అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ దంపతులు ముందుగా వేంకటేశ్వర ఆలయ ప్రాంగణంలో శమి పూజలో పాల్గొన్నారు. అనంతరం భద్రాద్రి స్టేడియంలో జరిగిన దసరా ప్రధాన వేడుకల్లో పాల్గొని ముందుగా ఏరియా సింగరేణి ముస్లిం ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన ఉచిత టీ, బిస్కట్ స్టాల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ ప్రసంగిస్తూ విజయదశమి వేడుకలు ఇంత ఘనంగా జరిగేందుకు సింగరేణి సంస్థతో పాటు చేయి చేయి కలిపి ఈ కార్యక్రమము భారీ ఎత్తున నిర్వహించటానికి ప్రతి ఉద్యోగి తమ వేతనముల నుండి రూ.200 లు నిధులు సమకూర్చిన మణుగూరు ఏరియా ఉద్యోగులకు, స్వచ్ఛందంగా విరాళాలు అందించిన అన్ని కార్మికుల సంఘాల నాయకులకు, అధికారుల సంఘం సిఎంఓఏఐకు, మణుగూరు ఫైన్ ఆర్ట్స్ అసోసియేషన్ వారికి సందర్భంగా అభినందనలు తెలిపారు.చైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాం నాయక్ దిశానిర్దేశకత్వంలో సింగరేణి సంస్థ బొగ్గు ఉత్పత్తిలో విద్యుత్ ఉత్పాదక రంగంలోదినదినాభివృద్ధి చెందుతుందని, మనందరికీ ఎంతో గర్వకారణమన్నారు. అనంతరం రాష్ట్ర స్థాయి కళాకారులచే, స్థానిక కళాకారులు ప్రదర్శించిన నృత్య కళాప్రదర్శనలు ఆహుతాలను ఎంతగానో ఆకట్టుకున్నాయి.ఈ వేడుకల్లో ప్రధాన ఘట్టమైన బాణాసంచా విన్యాసాలు, రామ లీలా (రావణ దహనం) కార్యక్రమం వేలాదిగా తరలి వచ్చిన సింగరేణియులను, వారి కుటుంబ సభ్యులను, పురజనులను సంభ్రమాశ్చర్యాలకు గురి చేశాయి.వేడుకల్లో డిఎస్పీ వి రవీందర్ రెడ్డి ఎస్ఓ టు జిఎం డి. శ్రీనివాస చారి , సేవ అధ్యక్షురాలు దుర్గం సుమతి రామచందర్ ప్రాజెక్ట్ అధికారి పికేఓసి పి. వీరభద్ర రావు, ఏరియా ఇంజినీర్ ఆర్. శ్రీనివాస్, ఏరియా రక్షణ అధికారి డి వెంకట రామారావు , డిజిఎం(పర్సనల్) ఎస్ రమేశ్ ఏఐటియూసి బ్రాంచ్ సెక్రటరీ వై రాంగోపాల్, ఐఎన్టియూసి వైస్ ప్రెసిడెంట్ వి.కృష్ణం రాజు, సిఎంఓఏఐ జనరల్ సెక్రటరీ వి.మధన్ నాయక్, డిజిఎం(సివిల్) జి. శివ ప్రసాద్ , ఏరియా సెక్యూరిటి అధికారి కే శ్రీనివాస్, డివై.ఎస్ ఈ(సివిల్) డివిఎస్ఎన్ ప్రవీణ్, సీనియర్ పర్సనల్ అధికారులు అధికారులు సింగు శ్రీనివాస్ రావు ,వి రామేశ్వర రావు, డి.నరేశ్, సంక్షేమ అధికారిని సాయి శ్వేత ఇతర అధికారులు, టిబిజికేఎస్ వైస్ ప్రెసిడెంట్ నాగేల్లి వెంకటేశ్వర్లు, సిఐటి యూ బ్రాంచ్ సెక్రటరీ వి.వెంకట రత్నం, ఐఎఫ్టియూ బ్రాంచ్ సెక్రటరీ ఎస్డి. నాసర్ పాషా, బిఎంఎస్ నాయకులు, స్పోర్ట్స్ అస్సిస్టెంట్ సుపెర్వైసర్ జాన్ వెస్లీ, సేవ కార్యదర్శి షాకిర, ఇల్లందు లేడీస్ క్లబ్ సభ్యులు, సేవ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం ప్రధాన ఆసుపత్రిలో " స్పెషల్ క్యాంపైన్ 5.0" కార్యక్రమం






కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)-కొత్తగూడెం సింగరేణి మెయిన్ ఆసుపత్రిలో కేంద్ర ప్రభుత్వ,మినిస్ట్రీ ఆఫ్ కోల్ ఆదేశాల మేరకు, సంస్థ చైర్మెన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరామ్ సూచనల మేరకు ఈనెల 2వ తేదీ నుండి 31వరకు జరిగే " స్పెషల్ క్యాంపెయిన్ 5.0" కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పరిసరాలను పరిశుభ్రం చేశారు.ఈ సందర్భం గా ఈ కార్యక్రమ నోడల్ అధికారి, జిఎం (ఐ,పిఎం) ఎం.శ్రీహరి మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా ఈ స్పెషల్ క్యాంపెయిన్ 5.0 ను నెలరోజుల పాటు జరుపుకుంటున్నామని తెలిపారు. సింగరేణి వివిధ యూనిట్లలో పరిశుభ్రత, స్థల సృష్టి, సుందరీకరణ, ఇ-వ్యర్థాల తొలగించాలని, ప్రతి ఉద్యోగి తన పనిస్థలాన్ని, పరిసరాలను పరిశుభ్రంగా, ఆకర్షణీయంగా మార్చడానికి బాధ్యత వహించాలి అని, ఈ విధంగా సింగరేణి ఇతర పబ్లిక్ సెక్టార్ యూనిట్లకు ఆదర్శంగా నిలవాలని కోరారు.ఎసిఎంఓ ఎం. ఉష మాట్లాడుతూ ఆసుపత్రిలో ఈ కార్యక్రమ నిర్వహణ ద్వారా పరిశుభ్రత, సుందరీకరణ, ఇ-వ్యర్థాల నిర్వహణ వంటి చర్యల వల్ల రోగులకు మెరుగైన ఆరోగ్య వాతావరణం లభిస్తుంది. ఉద్యోగుల భాగస్వామ్యం ఈ ప్రచారం విజయానికి మూలం అవుతుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం( ఎఐటియుసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్వి రమణమూర్తి , ప్రాథినిధ్య సంఘం (ఐఎన్టియుసి) వైస్ ప్రెసిడెంట్ పితాంబర రావు, ఆసుపత్రి వైద్యులు, పారామెడికల్ సిబ్బంది, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఒడిశా నైనీ నుంచి తమిళనాడు జెన్కో కు 2.88 మిలియన్ టన్నుల బొగ్గు సరఫరా

**-సింగరేణి సీఎండీతో తమిళనాడు జెన్ కో ఎండీ చర్చలు**
**-10 రోజుల్లో పూర్తి కానున్న ఇంధన సరఫరా ఒప్పందం**
**-నైనీ బొగ్గు కు మొదటి వినియోగదారుగా తమిళనాడు**



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)- సింగరేణి సంస్థ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఒడిశాలోని నైనీ బొగ్గు బ్లాక్ నుంచి తమిళనాడు పవర్ జనరేషన్ కార్పోరేషన్కు బొగ్గును సరఫరా చేసేందుకు సర్వం సిద్ధమైంది.ఈ బ్లాక్ నుంచి ఏటా 2.88 మిలియన్ టన్నుల బొగ్గు సరఫరాకు తమిళనాడు జెన్కో తో సింగరేణి సంస్థ మరో 10 రోజుల్లో ఇంధన సరఫరా ఒప్పందం చేసుకోనుంది. ఈ మేరకు శుక్రవారం హైదరాబాద్ సింగరేణి భవన్లో తమిళనాడు పవర్ జనరేషన్ కార్పోరేషన్ ఎండీ ఎం.గోవిందరావు%ా%సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ ను కలిసి చర్చలు జరిపారు.తమిళనాడులోని తుత్తుకూడి జిల్లా ఉడింగిడిలో ఉన్న 1200 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ కోసం ప్రతీ ఏడాది 2.88 మిలియన్ టన్నుల జీ-11 బొగ్గు అవసరముందని తమిళనాడు జెన్ కో ఎండీ ఎం.గోవిందరావు పేర్కొన్నారు. సింగరేణి నుంచి ఈ బొగ్గును సరఫరా చేయాల్సిందిగా కోరారు. దీనిపై సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ స్పందిస్తూ ఒడిశా లోని నైనీ బొగ్గు బ్లాక్ నుంచి ఉత్పత్తి ప్రారంభమైన నేపథ్యంలో రైలు, జల మార్గంలో సరఫరా చేసేందుకు సంసిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ మేరకు బొగ్గు సరఫరాకు ఏర్పాట్లు చేయాల్సిందిగా నైనీ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.అదే సమయంలో తమిళనాడు జెన్కో తో మరో 10 రోజుల్లో ఇంధన సరఫరా ఒప్పందం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాల్సిందిగా బొగ్గు రవాణా, మార్కెటింగ్ శాఖ అధికారులకు స్పష్టం చేశారు. సింగరేణితో తమిళనాడు జెన్ కోకు ఉన్న దీర్ఘ కాలిక బంధాన్ని మరింత బలపరిచేందుకు ఈ ఒప్పందం దోహదపడుతుందని ఈ సందర్భంగా సీఎండీ, తమిళనాడు జెన్ కో ఎండీ పేర్కొన్నారు.ఇప్పటికే సింగరేణి ద్వారా తమిళనాడు లోని నార్త్ చెన్నై విద్యుత్ ప్లాంట్కు ప్రతీ ఏడాది 1.75 మిలియన్ టన్నుల బొగ్గు సరఫరా జరుగుతోంది. తాజాగా ఒడిశాలోని నైనీ ప్రాజెక్టు నుంచి ఏడాదికి 2.88 మిలియన్ టన్నుల బొగ్గు సరఫరాకు అంగీకారం కుదిరింది.ఈ నేపథ్యంలో నైనీ బొగ్గుకు మొదటి వినియోగదారుగా తమిళనాడు నిలవనుండటం విశేషం.ఈ సమావేశంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(కోల్ మూవ్మెంట్) బి.వెంకన్న, జీఎం( కో ఆర్డినేషన్, మార్కెటింగ్) టి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు ఇన్సెంటివ్ చెల్లింపులో జరిగిన జాప్యం

**- నిరసన తెలిపిన ఏఐటియుసి**
**-తక్షణమే ఇన్సెంటివ్ డబ్బులు చెల్లించాలి**
**-బ్యాంకు మేనేజర్ కు వినతి పత్రం ఇచ్చిన ఏఐటీయూసీ ప్రతినిధి బృందం**

కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)-సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం, యాజమాన్యం దసరా పండుగ సందర్భంగా ఇన్సెంటివ్ రూ 5500లు చెల్లించే విషయంలో జరిగిన జాప్యం పై సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ - ఏఐటీయూసీ నాయకులు తీవ్ర నిరసనను తెలియజేశారు. శుక్రవారం కొత్తగూడెం లోని విద్యానగర్ హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ వద్దకు వెళ్లి బ్యాంకు మేనేజర్ని కలిసి వినతిపత్రం సమర్పించారు. సింగరేణి యాజమాన్యం నిర్ణయం మేరకు హెచ్డిఎఫ్సి బ్యాంకులో శాలరీ అకౌంట్స్ ప్రారంభించి లావాదేవీలు నిర్వహిస్తున్నప్పటికీ ట్రాన్సాక్షన్ సకాలంలో జరగడంలేదని విమర్శించారు. బుధవారం బ్యాంకులో చెక్కులు, కాంట్రాక్ట్ కార్మికుల అకౌంట్స్ లిస్టులను సమర్పించినప్పటికీ శుక్రవారం వరకు కాంట్రాక్ట్ కార్మికుల ఖాతాలలో డబ్బులు పడకపోవడం సరికాదని యూనియన్ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, ఉపాధ్యక్షులు కే డబ్ల్యు కృష్ణ ఫర్ లు విమర్శించారు. తక్షణమే ఇన్సెంటివ్ డబ్బులు చెల్లింపుకు చర్యలు తీసుకోపోతే ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎం చంద్రశేఖర్,కే నరసింహా, శంకర్, అనసూయ, శేఖర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
శనివారం 04, అక్టోబర్ 2025

# శ్రామిక మహిళల శ్రమకు గుర్తింపు, గౌరవం, భద్రత కల్పించాలి



కొత్తగూడెంటౌన్ ,సూర్య(మేజర్ న్యూస్)–ఉత్పత్తి,సేవారంగంలో మహిళల శ్రమ కీలకంగా ఉందని, సమాజ ప్రగతికి శ్రామిక మహిళలు తమ శ్రమని ధారపోస్తున్నారని ప్రముఖన్యాయవాది మల్లెల ఉషారాణి, ఏఎస్ఐ కస్తూరి, టియస్ యుటియఫ్ జిల్లా కార్యదర్శి పద్మారాణి అన్నారు. సిఐటియూ శ్రామిక మహిళా సమన్వయకమిటి జిల్లా కన్వెన్షన్ జయప్రదం కోసం స్తానిక టీచర్స్ భవన్‌లో ఆహ్వాన సంఘం సన్నహాక సమావేశం జిల్లా శ్రామిక మహిళా కన్వీనర్ జి పద్మ అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈసందర్భంగా ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. అన్నీ రంగాలలో మహిళల శ్రమ ఉన్నప్పటికీ తగిన గుర్తింపు గౌరవం దక్కడంలేదన్నారు. ఇంటిపని,కుటుంబ పోషణ,పిల్లల సంరక్షణలో మహిళల శ్రమకు ఎటువంటి గుర్తింపు లేదని ఆదోళన వ్యక్తంచేశారు. మహిళలకు అనేకచట్టాలు హక్కులు ఉన్నప్పటికి వాటి అమలు లోప భూయిష్టంగా ఉందన్నారు. శ్రామిక మహిళా జిల్లాకన్వీనర్ జిలుకర పద్మ, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బ్రహ్మాచారి మాట్లాడుతూ మాట్లాడుతూ లింగ వివక్షత, వేతన వివక్షత, తీవ్రస్థాయిలో ఉందన్నారు. ప్రభుత్వాలే చట్టాలను మార్పుచేసి శ్రమదోపిడికి పాల్పడుతున్నాయని విమర్శించారు. అత్యంత తక్కువ వేతనాలతో శ్రమని దోచుకునే దుర్మార్గపు సంస్కృతిని పెట్టుబడిదారి ఆర్థిక వ్యవస్థ సృష్టించిందన్నారు. ప్రపంచీకరణ విధానాలు ఫలితంగా మహిళా శ్రమను సరుకుగా మార్చిందని ఆవేదన వ్యక్తంచేశారు. ఈనెల 17,18తేదిలలో కొత్తగూడెం పట్టణంలో జిరిగే జిల్లా స్థాయి మహిళా శ్రామిక కన్వెన్షన్ నిర్వహించడం జరుగుతుందని ప్రకటించారు. జిల్లాలో శ్రామిక మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి పోరాట కార్యచరణను రూపొందిస్తామని తెలిపారు. ఈసమావేశంలో శ్రామిక మహిళా జిల్లా నాయకురాళ్ళు ఈసం వెంకటమ్మ, కె.సత్యా, యుటిఫ్ నాయకురాళ్ళు సత్యవాణి, వరలక్ష్మి, సిఐటియూ జిల్లా కమిటి సభ్యులు భుక్యారమేష్, నాయకురాళ్ళు, దుర్గమ్మ, విజయశీల, సుల్తానా, సారమ్మ, కళావతి, వెంకటనర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వాలీబాల్ విజేతలకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే జారె, పైడి సాయికుమార్..




దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) – మండల పరిధిలోని రాచూరుపల్లి గ్రామంలో జరుగుతున్న వాలీబాల్ పోటీలలో గెలుపొందిన విజేతలకు గురువారం స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, మండల యువ నాయకుడు పైడి సాయికుమార్ లు బహుమతి ప్రధానోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే మాట్లాడుతూ ఆటలలో గెలుపు ఓటములు సహజమన్నారు. గెలిచినవారు ఇంకా గెలుపు ధ్యేయంగా బాటలు వేసుకోవాలని ఓడిన వారు నిరాశ చెందకుండా గెలిచే వరకు ప్రయత్నాలు కొనసాగించాలన్నారు. ఈ క్రమంలోనే గెలిచిన విజేతలను యువ నాయకుడు పైడి సాయికుమార్ అభినందించారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం సత్తా చాటాలి

**–సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్**

కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)–స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం సత్తా చాటాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ పిలుపునిచ్చారు. శుక్రవారం మంచికంటి భవన్‌లో రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటి సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిపిఎం బలంగా ఉన్న స్థానాల్లో పోటీ చేస్తుందని తెలిపారు. పార్టీ విధానం ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ఎన్నికలు సాధనంగా ఉపయోగించుకోవాలన్నారు. స్థానిక ఎన్నికల్లో గ్రామాల అభివృద్ధికి అంకితమై పని చేస్తున్న సిపిఎంకు ఓటు వేసే విధంగా ప్రజలను చైతన్యం చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ రాజకీయ విధానానికి లోబడి ఎన్నికల ఎత్తుగడలు ఉండాలని, బీజేపీని ఓడించే విధంగా రాజకీయ కృషి ఉండాలన్నారు. బలమైన స్థానాలు అన్నింటిలో సిపిఎం పోటీ చేస్తుందని, ప్రతి మండలంలో ప్రాతినిధ్యం ఉంటుందని తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎజె రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొక్కెరపాటి పుల్లయ్య, ఎం బి నర్సారెడ్డి, కారం పుల్లయ్య, కే బ్రహ్మచారి, లిక్కి బాలరాజు, అన్నవరపు సత్యనారాయణ, రేపాకుల శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు కొండపల్లి శ్రీధర్, ఎస్ ఏ నబీ, గడ్డం స్వామి, వంశీ, వీర్ల రమేష్, మోరంపూడి శ్రీనివాస్, చిలకమ్మ, గంగ, నరేష్, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ కౌన్సిలర్ ఆధ్వర్యంలో దుర్గామాత ఊరేగింపు



ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)–ఇల్లందు మున్సిపాలిటీ 15 అవార్డు మాజీ కౌన్సిలర్ సుదర్శన్ కోరి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో దుర్గామాత విగ్రహాన్ని కారుపై తమ ఇంటి వద్ద నుండి ఊరేగింపుగా పాత ఇల్లందులపాడు కాళీమాత ఆలయానికి భాజ భజంత్రీలతో తీసుకువెళ్లారు. ఈ ఊరేగింపులో సాంప్రదాయ నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. దుర్గామాత ను మహారాష్ట్ర నాగపూర్ నుండి తీసుకొచ్చినట్లు సుదర్శన్ కోరిక తెలిపారు. నవరాత్రులు పూజలు అందుకున్న అనంతరం విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకువెళ్లి నిమజ్జనం చేసినట్టు తెలిపారు.

# భక్తి శ్రద్ధలతో విజయదశమి పండుగ వేడుకలు

**–ప్రత్యేక పూజల్లో పాల్గొన్న భక్తులు**
**–కోలాటం,డీజే పాటల నడుమ దుర్గాదేవి అమ్మవారి ఊరేగింపు**





కొత్తగూడెం అర్బన్ ,సూర్య(మేజర్ న్యూస్)–మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో దుర్గాదేవి శరన్నవరాత్రుల వేడుకలు ఘనంగా నిర్వహించారు.. దీనిలో భాగంగా మెయిన్ హాస్పిటల్ ఏరియాలోని ఎండీ క్యాటర్స్ లో మొట్టమొదటి సారిగా ఏర్పాటు చేసిన ప్రత్యేక మండపంలో ప్రతిష్టించిన దుర్గాదేవి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో క్యాటర్స్ లో గురువారం గత తొమ్మిది రోజుల నుంచి వివిధ రూపాల్లో విశేష పూజలు అందుకున్న అమ్మవారి విగ్రహాన్ని విజయదశమి రోజున ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం అమ్మవారికి విశేష పూజలు, హెూమా కార్యక్రమాలు ఏర్పాటు చేసారు. అనంతరం వీధుల్లో దుర్గాదేవి అమ్మవారి ప్రతిమను కోలాటాలు డీజే పాటల నడుమ ఊరేగించారు. అనంతరం అమ్మవారి విగ్రహ నిమజ్జన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## భక్తి శ్రద్ధలతో విజయదశమి పండుగ వేడుకలు

**–ప్రత్యేక పూజల్లో పాల్గొన్న భక్తులు**

**–భక్తుల కొరకు మహా అన్న ప్రసాద వితరణ**

**–కోలాటం,డీజే పాటల నడుమ దుర్గాదేవి అమ్మవారి ఊరేగింపు**

జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) – మండలంలోని పలు గ్రామాలలో గురువారం విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని గ్రామాల ప్రధాన ఆలయాలు,మండపాల్లో గత తొమ్మిది రోజుల నుంచి వివిధ రూపాల్లో విశేష పూజలు అందుకున్న అమ్మవారి విగ్రహాన్ని విజయదశమి రోజున ప్రత్యేకంగా అలంకరించారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తుల కొరకు మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం గ్రామాల్లోని వీధుల్లో దుర్గాదేవి అమ్మవారి ప్రతిమను కోలాటాలు డీజే పాటల నడుమ ఊరేగించారు. అనంతరం అమ్మవారి విగ్రహ నిమజ్జన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ తో దామోదర్ రెడ్డికి విడ దియారని సంబంధం!

**-కామేపల్లి కాంగ్రెస్ పార్టీ కి ఆ యన మృతి తీరని లోటు,**
**- శోకసముద్రంలో కాంగ్రెస్ అభిమానులు,**
**-మిత్రుడి కోసం పదవి త్యాగం చేసిన దామన్న,**
**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్,**

రాజకీయాల్లో ఎవరైనా మంత్రి పదవి కోసం పోరాటం చేస్తారు.. కానీ ఈయన తన మిత్రుడిని సీఎం చెయ్యాలని గట్టిగా మాట్లాడి కొత్త క్యాబినెట్ మంత్రి పదవి మరియు తరువాతి ఎన్నికల్లో తనతో పాటు తన సొంత అన్న టికెట్ కూడా పోగొట్టుకున్నారు. నాకు టికెట్ ఇవ్వరా?సత్తా చూపుతా అని ఇండిపెండెంట్ గా పోటీచేసి గే లిచాడు..అన్న మాత్రం 1700 తేడాతో ఓడిపోయాడు ఆ రాంరెడ్డి సోదరులకు టికెట్ ఇవ్వని కాంగ్రెసుకు ఆ 1994 ఎన్నికల్లో మొత్తం 294 స్థానాల్లో దక్కింది కేవలం 26 మాత్రమే..!ఉమ్మడి ఖమ్మం మరియు నల్గొండలోని మొత్తం 21 స్థానాల్లో కాంగ్రెస్ ఒక్క సీట్ కూడా గెలవలేదు. 1993లో నేదురుమల్లి జనార్ధన్ రెడ్డిగారిని సీఎంగా తప్పించే సమయంలో నేదురుమల్లి క్యాబినెట్లో ఉన్న రాంరెడ్డి దామోదర్ రెడ్డి ,జలగం ప్రసాద్ రావు వైస్సార్ ను సీఎం చేయాలని డిమాండ్ చేశారు కానీ నాటి ప్రధాని పీవీ కోట్ల విజయభాస్కర్ రెడ్డి గారిని సీఎం చేశారు. కోట్ల మంత్రివర్గంలో దామోదర్ రెడ్డి ,జలగం ప్రసాద్లకు స్థానం దక్కలేదు. 1994 ఎన్నికల్లో దామోదరరెడ్డికి కాంగ్రెస్ టికెట్ ఇవ్వలేదు. అప్పటి సీఎం కోట్ల విజయభాస్కర్ రెడ్డి.నాటి సీఎం ఎన్టీఆర్ తమపార్టీలో చేరమని ఆహ్వానించినా దామోదర్ రెడ్డి టీడీపీలో చేరకుండా కాంగ్రెస్ అనుబంధసభ్యుడుగా ఉంటూ రాజ్యసభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి దక్కన్ క్రానికల్ చైర్మన్ వెంకట్రామిరెడ్డికే ఓటు వేశారు.కట్ చేస్తే 10 ఏళ్ల తరువాత ,ఎవరు సీఎం కావాలని పోరాడారో అదే నేత వైస్సార్ క్యాబినెట్లో అన్నదమ్ములు(2004లో తమ్ముడు,2009లో అన్న) ఇద్దరు మంత్రులుగా చేయటం ఒక రికార్డ్.

తెలుగు రాష్ట్రాల్లో ఐదుసార్లు గెలిచి ,మంత్రులుగా పనిచేసిన సోదరులు మరొకరు లేరు. అన్న రాంరెడ్డి వెంకటరెడ్డి గారు ఖమ్మం జిల్లా రాజకీయాలలో చురుకైన పాత్ర పోషించి జిల్లాలో వరుసగా ఐదు సార్లు శాసనసభ్యునిగా ఒకసారి మంత్రిగా ఖమ్మం జిల్లా ప్రజల



అభిమానం చురగొన్నారు 2016 లో మరణించారు శాసనసభ్యుని హెూదాలోతమ్ముడు దామోదర్ రెడ్డి తొలుత వరుస ఎన్నికల్లో గెలుస్తూ చివరి ఎన్నికల్లో ముఖ్యంగా తెలంగాణ ఏర్పడిన తరువాత ఒక్కసారి కూడా ఎమ్మెల్యేగా గెలవలేకపోయారు.. 2014, 2018 %డ% 2023 సూర్యాపేట నుంచి వరుసగా ఓడిపోయారు కానీ కానీ ప్రతి ఎన్నికలో 5000 కన్నా తక్కువ ఓట్ల తేడాతోనే ఓడిపోయారు. రాంరెడ్డి సోదరులు అంటే పశుపోషణకు పేరు.ముఖ్యంగా పెద్దాయన వెంకటరెడ్డి పందెం ఎద్దులను పెంచేవారు. సంవత్సరంలో మూడు నెలలు పాటు తిరునాళలు జరిగే ప్రాంతంలో ఎద్దులను తీసుకొని వెళ్లేవారు. గెలుపు ఓటములకు అతీతంగా రాంరెడ్డి సోదరులను మరికొన్ని తరాలు ఖమ్మం నల్గొండ ప్రాంత ప్రజలు గుర్తుపెట్టుకుంటారు.. రాంరెడ్డి దామోదర్ రెడ్డి గారికి కామేపల్లి మండలకాంగ్రెస్ కార్య కర్త ల అశృనివాళి..

# యువత రాజకీయాల్లోకి రావాలి...

## .డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బొడ్డు మధు

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**




ఖమ్మం రూరల్కలుషితమైన నేటి రాజకీయాలను గాడిలో పెట్టేందుకు యువత రాజకీయాల్లోకి రావాలని భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బొడ్డు మధు అన్నారు. మండలంలోని వరంగల్ క్రాస్ రోడ్డు వద్ద గల తమ్మినేని సుబ్బయ్య భవన్లో పాలేరు డివిజన్ డివైఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశం సంఘం నాయకులు తోట నరేష్ రెడ్డి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో మధు మాట్లాడుతూ...కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న యువజన వ్యతిరేక విధానాలను వివరించారు. ఉపాధి,ఉద్యోగాల్లో పాలకులు వ్యవహరిస్తున్న తీరును తెలిపారు.నేటి యువతను కులం,మతం,ప్రాంతం పేరుతో కొన్ని రాజకీయాలు పార్టీలు పక్కదారి పట్టిస్తున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు.యువతీ,యువకులు స్వచ్ఛమైన రాజకీయాలను అధ్యయనం చేయాలని కోరారు.ఈనెల 8వ తేదీన తిరుమలయపాలెం మండలంలోని పిండిప్రోలు గ్రామంలో జరిగే డివైఎఫ్ఐ పాలేరు డివిజన్ 13వ మహాసభను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ మహాసభకు పాలేరు డివిజన్లోని యువకులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.ఈ సమావేశంలో డివైఎఫ్ఐ నాయకులు రాసాల నవీన్,బోడపట్ల కార్తీక్,నాగరాజు, మల్లెబోయన రాజశేఖర్,చీర్ల చక్రి,రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

# యువత మహాత్మా గాంధీ మార్గంలో నడవాలి

## ఘనంగా జాతిపిత మహాత్మా గాంధీ 156వ జయంతి

**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**



యువత మహాత్మా గాంధీ ఆశయ సాధనకు, ఆలోచనలకు అనుగుణంగా ముందుకు సాగాలని మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాలి దుర్గారావు, గాంధీ పథం మధిర నియోజకవర్గ కన్వీనర్ పాసంగులపాటి కోటేశ్వరరావు లు అన్నారు. గురువారం మండలం లోని రావినూతల గ్రామంలో మహాత్మా గాంధీ 156వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి సీనియర్ కాంగ్రెస్ నాయకులు బంధం నాగేశ్వరరావు, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు పిల్లలమర్రి నాగేశ్వరరావు, చేబ్రోలు వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ యువనేత బీపీ నాయక్, మండల కాంగ్రెస్ నాయకులు భూక్యా సైదా నాయక్, మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వట్టికొండ రామకృష్ణ, ఆ పార్టీ బోనకల్, రావినూతల గ్రామ శాఖల అధ్యక్షులు తోటపల్లి స్వామి, తాళ్లూరు రవి, నాయకులు గఫూర్, జానీ, రంగయ్య, చేబ్రోలు మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

**మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో...**

మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గురువారం బోనకల్ పాత పోలీస్ స్టేషన్ సెంటర్ లో జాతిపిత మహాత్మా గాంధీ 156వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు, మండల అఖిలపక్ష పార్టీల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చేడే వెంకటేశ్వరరావు, ఆ సంఘం నాయకులు బచ్చు వెంకటేశ్వరావు, పల్లపోతుల గోపి, చన్నా భాను, రాయపూడి శ్రీనివాసరావు, అఖిలపక్ష పార్టీల నాయకులు మడిపల్లి గోపాలరావు, దొండపాటి నాగేశ్వరరావు కిలారు సురేష్, గుగులోతు నరేష్, బానోతు కొండ చేబ్రోలు మల్లికార్జునరావు, గుగులోతు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్‌ఫీల్డ్ హైవే సర్వీసు రోడ్డు ఏర్పాటు చేయండి

## -బిజెపి రాష్ట్ర అధ్యక్షులకు నెల్లూరి వినతి

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**



ఖమ్మం నుండి దేవరపల్లి వెళుతున్న గ్రీన్ ఫీల్డ్ హైవే విషయంలో రైతులు పడుతున్న సమస్యలను బిజెపి ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నారపనేని రామచంద్ర దృష్టికి తీసుకువెళ్లారు. శుక్రవారం హైదరాబాదులోని పార్టీ కార్యాలయంలో ఆయనను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఖమ్మం నుండి దేవరపల్లి వరకు నిర్మాణంలో ఉన్న గ్రీన్‌ఫీల్డ్ హైవే వలన రైతులు పడుతున్న ఇబ్బందులను ఈ సందర్భంగా వివరించారు.సత్తుపల్లి ఎగ్జిట్ వరకు సాగుతున్న ఈ హైవే నిర్మాణం భూములను రెండు ముక్కలుగా విభజించిందని, పొలాలకు వెళ్లే దారులు లేక రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. ట్రాక్టర్లు, హార్వెస్టర్లు, ధాన్యం రవాణా వాహనాలకు దారి లేకపోవడంతో సాగు పనులు స్తంభించిపోతున్నాయని, చెరువులు వాగులు కాలువల క్రింద ఉన్న భూములకు చేరుకోవడమే కష్టసాధ్యమైందని నెల్లూరి వివరించారు. నాగార్జునసాగర్ కమాండ్ ఏరియాలో ఉన్న ఈ భూములు నీటిపారుదల ఆధారంగానే పంటలు పండిస్తాయని, కానీ సర్వీసు రోడ్లు లేకపోవడం వల్ల వ్యవసాయ కార్యకలాపాలు కొనసాగించడం కష్టమైందని చెప్పారు. హైవే కోసం రైతులు వ్యతిరేకం కాదని, కానీ వారి జీవనాధారాన్ని కాపాడే విధంగా వెంటనే ఇరువైపులా సర్వీసు రోడ్లను నిర్మించాల్సిన అవసరం ఉందని ఆయన రాష్ట్ర నాయకత్వం దృష్టికి తీసుకువెళ్లారు. సర్వీస్ రోడ్ నిర్మాణ విషయంలో జాతీయ నేతల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కరించాలని కోరారు. అదేవిధంగా వినతి పత్రాన్ని కేంద్ర రహదారులు, రవాణా ,హైవేల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, బిజెపి జాతీయ నాయకులు, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలకు ఇంచార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి లకు వినతి పత్రం పంపినారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో బిజెపి నాయకులు బండారు నరేష్, యార్లగడ్డ రాఘవ రావు తదితరులు ఉన్నారు.

# అన్ని స్థానాలలో కాంగ్రెస్ విజయం సాధించాలి

## -మంత్రి సమక్షంలో కాంగ్రెస్ లో చేరిన

## -ఎత్తిపోతుల పథకం చైర్మన్ హరిబాబు,-రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



స్థానిక సంస్థల ఎన్నికలలో అన్ని స్థానాలలో కాంగ్రెస్ విజయం సాధించాలని రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచించారు. మండలం లోని రాజేశ్వరపురం గ్రామానికి చెందిన మోటాపురం ఎత్తిపోతుల పథకం చైర్మన్ దండా హరిబాబు తన అనుచరులతో గురువారం మంత్రి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు.వీరికి మంత్రి కండువా కప్పి సాదరంగా అహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించాలని సూచించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు అందించినట్లు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయ దుంభి మోగించాలని సూచించారు. నాయకులు సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీ రామసాయం రఘురాంరెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు,మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, నాయకులు కొడాలి గోవిందరావు,బచ్చలకూరి నాగరాజు,జెర్రిపోతుల అంజని,దండ పుల్లయ్య,ఎర్రబోయిన నరసయ్య, నల్లని మల్లికార్జునరావు, కొమ్మినేని పుల్లమ్మ, పాకనాటి కన్నారెడ్డి,కొమ్మినేని విజయబాబు కొచ్చర్ల శ్రీనివాసరావు,వీరిల్లి నాగరాజు,దండా నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ ఆచరించిన విలువలు యువతరానికి ఆదర్శం

**– బోనకల్ పంచాయతీ కార్యదర్శి కోలా రాజేశ్వరి**



**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):** మహాత్మా గాంధీ ఆచరించిన విలువలు, ఆయన చూపించిన బాట యువతరానికి ఆదర్శమని బోనకల్ పంచాయతీ కార్యదర్శి కోలా రాజేశ్వరి అన్నారు. గురువారం బోనకల్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో దేశ స్వాతంత్రం కోసం ముందుండి దేశాన్ని నడిపించిన జాతిపిత మహాత్మా గాంధీ 156వ జయంతి సందర్భంగా కోలా రాజేశ్వరి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారత జాతిని ఏకతాటిపై నడిపించి బ్రిటిష్ సామ్రాజ్యంపై శాంతి అహింసలతో పోరాడి దేశానికి స్వాతంత్రం తెచ్చిన మహాత్ముడు చూపిన బాట ఆయన ఆచరించిన విలువలు యువతరానికి ఆదర్శం కావాలని అప్పుడే మనం కలలు నవభారత నిర్మాణం సాధ్యం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది అంతోటి రమేష్, మంద నాగరాజు షేక్ దస్తగిరి అంతోటి నాగేశ్వరరావు, తోటపల్లి శ్రీను, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సిపిఐ సానుభూతిపరురాలు భాగం సీతమ్మ మృతి

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**



ఏదులాపురం మున్సిపాలిటీ పరిధి, తాళ్ళేసి తండాలోని సూర్య నగర్కు చెందిన భాగం సీతమ్మ (80) అనారోగ్యంతో శుక్రవారం ఇంటి వద్ద మృతి చెందింది. విషయం తెలుసు కున్న సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. మృతురాలి కుమారుడు భాగం రంగారావు అక్కడి సిపిఐ శాఖ సభ్యుడిగా క్రియాశీలకంగా పనిచేస్తున్నాడు. నివాళులర్పించిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు మిడకంటి చిన వెంకటరెడ్డి, సిపిఐ మండల సమితి సభ్యుడు దండి రంగారావు, శాఖ సెక్రెటరీ కృష్ణ, ఉప్పల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రామన్నపేట కాలనీలో అయ్యప్పలకు అన్నదానం




**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):** ఖమ్మం నగరంలోని 60వ డివిజన్ రామన్నపేట కాలనీ లో శుక్రవారం అయ్యప్పలు మాల ధారణ చేశారు. మాల ధారణ తొలి రోజు పురస్కరించుకుని రామన్నపేట కాలనీలోని బొమ్మ స్వామి గుడి లో గొలుసుల తిరుమలరావు గురుస్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా 1వ డివిజన్ కైకొండా యిగూడెం కాంగ్రెస్ పార్టీ నాయకుడు నాగటి ఉపేందర్ ఆధ్వర్యంలో స్వాములకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ... అయ్యప్ప మాలధారణ అనేది భక్తి, నియమాలు, శుద్ధతకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. భక్తులు స్వామి నియమాలు పాటించి విజయవంతంగా దైవ దర్శనానికి వెళ్లాలని ఆకాంక్షించారు.

# హే... గాంధీ!

**– ఏందీ.. ఈ దుస్థితి!**

**–సోషల్ మీడియాలో జాతిపితపై బహిరంగ విద్వేషం**



**తల్లాడ సూర్య మేజర్ న్యూస్: –** అక్టోబర్ రెండో తేదీన గాంధీ జయంతిని దేశం మొత్తం ఘనంగా నిర్వహించుకుంది. రాజకీయ ప్రముఖులు,మేధావులు అందరూ గాంధీ మహాత్ముడి సిద్ధాంతాలను పాటించాలని పిలుపునిచ్చారు. అహింసా మార్గంలో స్వతంత్ర సాధనలో ప్రథమ భాగంలో నిలిచిన మహాత్ముడికి వ్యతిరేకంగా మాట్లాడాలన్న ఆలోచన కూడా గతంలో ఎవరికీ వచ్చేది కాదు.ఎందుకంటే ఆయన విధానాలు దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిపె ట్టాయని అందరూ నమ్ముతారు. ప్రస్తుతం సమాజంలో సోషల్ మీడియా విజృంభణ,కొంతమంది పాలకుల ద్వంద వైఖరితో జాతిపితపై వ్యతిరేక భావం పెరిగేలా చేస్తున్నారు కొందరు.భావజాలం వ్యతిరేకమని ఆయనపై విషం చిమ్మేస్తున్నారు.గాంధీ జయంతి రోజున ఈ మార్పు ఈ సారి మరింత ఎక్కువగా కనిపించింది.ఆయన జయంతికి శుభాకాంక్షలు చెప్పేవారి కన్నా. విమర్శిస్తూ,ద్వేషిస్తూ ట్వీట్లు పెట్టేవారు ఎక్కువ య్యారు.ఈ మార్పు అనూహ్యంగా కనిపిస్తోంది.చాలా మంది గాడ్సేను పొగుడుతూ తమ అభిప్రాయం చెప్పడం మారుతున్న పరిస్థితు లకు అద్దం పడుతుంది. ప్రస్తుత పరిస్థితులను చూస్తుంటే చరిత్రను వక్రీకరించుకుంటున్న ఫలితమే ఈ పరిణా మాలకు కారణమని గాంధీ మద్దతుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గతంలో ఏం జరిగిందో.. మనకు పాఠ్యపుస్తకాల ద్వారా తెలియజేశారు.అప్పట్లో గాంధీ చెప్పిన అహింసా సిద్ధాంతం ఇప్పుడు పనికి రాదని చాలా మంది చెబుతున్నారు.ఇప్పుడు పనికి రాకపోవచ్చు కానీ అప్పట్లో లక్షల మంది భారతీయులు హింస కారణంగా చనిపోకుండా కాపాడిన సిద్ధాంతం అది.గాంధీ మహాత్ముడ్ని ప్రపంచదేశాలు అభిమానిస్తాయి కానీ మన దేశంలో మాత్రం వ్యతిరేకత ఇప్పుడు పెంచుకోవడం మాత్రం అనూహ్య పరిణామమే అంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు కొంతమంది రాజకీయ,సామాజిక కార్యకర్తలు.ఏమీ తెలియని తరానికి ఆయన చెప్పినవి వింతగా అనిపిస్తున్నాయి.హింసాత్మక భావజాలంతో వ్యతిరేకత పెంచుకుం టున్నారు.ఎంత ఘోరం అంటే.. హత్య చేసిన గాడ్సేను పొగుడుతున్నారు.ఇది దేశ వారసత్వానికి ప్రమాదకరం అని మేధావి వర్గం సైతం ఆందోళన వ్యక్తం చేస్తుంది.ఇలాంటి వాటిని తగ్గించకపోతే దేశ ఇమేజ్‌పైనే మరకపడే ప్రమాదం ఉందనీ పలువురు అభిప్రాయపడుతున్నారు.

# సాహిత్య సారధి లెనిన్ శ్రీనివాస్‌కు ఆహ్వానం




**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :** విజయవాడ లో 2025 నవంబర్ 22,23 తేదీలలో జాతీయ సాంస్కృతిక ఉత్సవాలు ఎన్ టి ఆర్ జిల్లా ఎంత్రాంగం, ఆంధ్ర ప్రదేశ్ పర్యాటక శాఖ మరియు మల్లెతీగ సాహిత్య సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే సభలకు నిర్వాహకులు కలిమి శ్రీ నుండి వికాస వేదిక సాహిత్య సంస్థ వ్యవస్థాపకప్రధాన కార్యదర్శి లెనిన్ శ్రీనివాస్ కు ఆహ్వానం అందినది.

ఖమ్మం జిల్లా ఖమ్మం రూరల్ మండలం కాచిరాజు గూడెం గ్రామానికి చెందిన లెనిన్ శ్రీనివాస్ వర్ధమాన, బాలకవులను ప్రోత్సాహిస్తూ, పుస్తకాలు వేసుకునే వారిని, వేదిక దొరకక ఎదురుచూసే నూతన కవులను, ఉభయ తెలుగు రాష్ట్రాలలో అనేక ప్రాంతాలకు పరిచయం చేస్తూ ఎందరినో ఆదరిస్తూ సాహిత్యానికి విశిష్ట సేవలందిస్తున్న నిత్యకృషీ వలుడుకి సభలలో సాహితీ ప్రముఖుల చేతులతో ఘనంగా సత్కారించనున్నట్లు తెలియజేశారు. ఈ విధంగా మన జిల్లా వాసికి గౌరవం దక్కడం గర్వకారణం అని వివిధ వర్గాల ప్రముఖులు, సాహితీ వేత్తలు అభినందనలు తెలిపారు.

ఈ సందర్భంగా సాధనాల వేంకట స్వామి నాయుడు, బుక్కా సత్యనారాయణ, నామవరపు కాంతేశ్వర్ రావు, కొత్త శంకర్ రెడ్డి, తాళ్ళురి వేంకట కృష్ణ, భారతి శ్రీనివాస్, శైలజ శ్రీనివాస్, జయవాసు, రాజేందర్, కొంపెల్లి రామయ్య, ఆవుల వీరభద్రం, విజయరామ రాజు, చిన్న హుస్సేన్, పి రమేష్ బాబు, వీరబాబు, కృష్ణమూర్తి, చుంచు వెంకట్, నరసింహ చారి, శోభనాద్రి, సునీత, గుడిసె రాజశేఖర్ తదితరులు అభినందనలు తెలియజే శారు.

## ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు మృతి

**చింతకాని సూర్య మేజర్ న్యూస్:**



చింతకాని మండల పరిధిలోని ప్రొద్దుటూరు గ్రామంలో ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు, సాయుధ పోరాట వీరులు బొమ్మినేని తిరుపయ్య(98) గురువారం తెల్లవారుజామున అనారోగ్య కారణాలతో మృతి చెందారు. గాంధీ జయంతి రోజే స్వాతంత్ర సమరయోధులు తిరపయ్య మృతి చెందాడని గ్రామస్తులు చర్చించుకున్నారు. తిరపయ్యకు భార్య, ఇద్దరు కుమా రులు ఉన్నారు. తిరపయ్య మృతి పట్ల గ్రామంలోని పలువురు నాయకులు, మండలాధికారులు, కుటుంబ సభ్యులు తదితరులు నివాళులర్పించారు.

## బతుకమ్మ వేడుకల్లో అపశృతి

**–శంకుస్థాపన దిమ్మె మీదపడి ఉపాధ్యాయుడు మృతి శోకసంద్రంలో గ్రామస్తులు, బంధువులు**



**కల్లూరు అక్టోబర్03(సూర్య న్యూస్)** కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని కప్పల బంధం గ్రామంలో పండగ పూట విషాదం చోటుచేసుకుంది. బతుక మ్మ వేడుకల్లో భాగంగా ఓ ఉపాధ్యా యుడు మృత్యువా తపడ్డాడు. స్థానికు లు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామా నికి చెందిన వేముల శ్రీనివాస్ (48) గురువారం రాత్రి ఇంటి ముందు కుటుంబీకు లతో కూర్చుని బతుకమ్మ సంబరాలను వీక్షిస్తుండగా.. సంబరాలను ఊరేగిస్తున్నటువంటి ట్రాక్టర్ రివర్స్ చేస్తున్న తరుణంలో సీసీ రోడ్డు శంకుస్థాపన దిమ్మె విరిగి శ్రీనివాస్ పై పడటంతో తీవ్రగాయాలు అయ్యాయి. చికిత్స నిమిత్తం ఖమ్మం తరలించగా చికిత్సపొందుతూ శుక్రవారం తెల్లవారుజామున మృతిచెందాడు. శ్రీనివాస ప్రస్తుతం డిప్టేషన్ పై ప్రభుత్వ పాఠశా లలో తెలుగు ఉపాధ్యాయులుగా విధు లు నిర్వహిస్తున్నాడు. ఆయన మృతితో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు శోక సంద్రంలో మునిగిపోయారు. మృతుడికి భార్య పిల్లలు ఉన్నారు.

# బిఆర్ఎస్ లో చేరిన యువకులు

**–కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన సండ్ర**



**కల్లూరు అక్టోబర్03( సూర్య న్యూస్):** బిఆర్ఎస్ పార్టీ సర్వసభ్య సమావేశం మున్సిపాలిటీ పరిధి డి ఎన్ పి ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ సమావే శానికి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని నాయకులకు, కార్యకర్తలకు స్థానిక ఎన్నికల పై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా లక్ష్మీపురం (రాళ్ల బంజర) గ్రామానికి చెందిన యువకులు దనేకుల నాగేశ్వరరావు,మాజీ వార్డు సభ్యులు వీర ప్రసాద్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. సండ్ర వెంకట వీరయ్య కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అన్ని రంగాల్లో విఫలమైందని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని అన్నారు. భూక్య నాగరాజు, ఇస్లావత్ సాయి భూక్య రుష్యా నాయక్, ఇస్లావత్ నాగరాజు తదితరులు పార్టీలో చేరారు.

# కోట మైసమ్మ తల్లి జాతరకు తరలివచ్చిన భక్త జనం..

**-శ్రీ కోటమైసమ్మ తల్లిని దర్శించుకున్న ప్రముఖులు...**

**-కోట మైసమ్మ జాతరలో ధరలకు అంతులేదు.**



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి అక్టోబర్ 3) ఎన్నో వందల సంవత్సరాల క్రితం సింగరేణి మండలంలోని ఉసిరికాయలపల్లి గ్రామంలో కొలువైన కోట మైసమ్మ తల్లి .దసరా సందర్భంగా ఖమ్మం జిల్లా, సింగరేణి మండలం, ఉసిరికాయలపల్లి కోటమైసమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో గురువారం జాతర ఘనంగా ప్రారంభమైంది. ఐదు రోజులు పాటు రాత్రి పగలు నిరంతరాయం సాగే ఈ జాతర కు జనం తరలివస్తున్నారు. రెండోవ రోజు శుక్రవారం అమ్మవారిని దర్శనానికి జనం క్యూ కట్టారు. ఆలయ వద్ద వాహన పూజకు విశేష ప్రాముఖ్యత ఉండటంతో భక్తులు వాహనలకు పూజ చేయించుకోవటానికి అధికంగా పోటీలు పడ్డారు. వాహన పూజకు భక్తులు అధిక ప్రాధాన్యత ఇస్తుండటంతో దేవదాయశాఖ దానికి అనుగుణంగా ఏర్పాట్లను చేసింది. వాహన పూజకు ప్రత్యేకంగా అర్చకులను నియమించారు. జాతరలో ఏర్పాటు చేసిన వినోద సాధనాల్కెన టవర్ రైడర్, రేంజర్ రైడర్, జాయింట్ విల్స్, కొలంబో, సోలంబో, క్రాస్ వీల్, డ్రాగన్ ట్రైన్ వంటి వాటిలో విహరిస్తూ యువత కేరింతలు కొట్టారు. జాతరలో బూరల హోరు, యువత ఈలల శబ్దంతో జాతర ప్రాంగణం సందండిగా మారింది.పోలీసులు ట్రాఫిక్‌ను నియంత్రస్తూ వాహనాలను పోలంపల్లి క్రాస్ రోడ్‌లోని కోటమైసమ్మ తల్లి ఆర్చి వద్దనే వాహనాలను నిలిపి వేస్తున్నారు. అక్కడి నుండి భక్తులు నడకనే రావాలని కోరుతున్నారు. మజాతరలో ఆవాంచనీయ ఘటనలు జరగకుండా 24 గంటలకు ప్రత్యేక పోలీసు బంధోబస్తు నిర్వహిస్తున్నట్లు సింగరేణి సీఐ తిరుపతిరెడ్డి, ఎస్సై బైరు గోపిలు తెలిపారు. జాతరలో అనుమానిత వ్యక్తుల సమాచారంను వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. జాతరలో వైద్యశాఖ ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి భక్తులకు నిరంతరం వైద్య సేవలం దిస్తుంది.



**కోటమైసమ్మతల్లి ఆలయంలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు**

దసరా జాతర సందర్భంగా కోటమైసమ్మ తల్లిని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఎమ్మెల్సీ తాతా మధు,ఇన్‌కం ట్యాక్స్ కమీషనర్ లావుడ్యా జీవన్‌లాల్, ఇల్లందు మాజీ మున్సిపాల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్లు లు కుటుంబ సభ్యులతో కలిసి కోటమైసమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.



ఆలయంలో వారు ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు ఎలాంటి ఆసౌకర్యం కల్గకుండా ఆలయ చైర్మన్ డాక్టర్ పర్సా పట్టాభి రామారావు, ఈవో కొండకింది వేణుగోపాలాచార్యులు దగ్గరుండి జాతరను పర్యవేక్షిస్తున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలను ప్రధాన అర్చకులు కొత్తలంక కైలాస శర్మ ఆధ్వర్యంలో వేద పండితులు నిర్వహిస్తున్నారు.

**జాతరలో ధరల మోత**

కోటమైసమ్మ తల్లి జాతరలో విపరీతమైన ధరల తో భక్తులు విస్మయం చెందారు. కొబ్బరికాయ ధర రూ.60, బంగు పేలాలు రూ.50, వాహన పూజ వస్తువుల ధర రూ.400 ఉండటంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. టెండర్ సమయంలో ధరల నియంత్రణపై ఎలాంటిఅంక్షలు లేక పోవటంతో పాటదారులు ఇష్టం వచ్చినట్లు ధరలకు అమ్మకాలు సాగిస్తున్నారు. వినోధ సాధనాల్కెన టవర్ రైడర్, రేంజర్ రైడర్, జాయింట్ విల్స్, కొలంబో, సోలంబో, క్రాస్ వీల్, డ్రాగన్ ట్రైన్ వంటి వాటి ధరలు నిర్వాహకులు ఇష్టం వచ్చినట్లు పెంచేస్తున్నారు. రేండేళ్లక్రితం రూ.60 ఉన్న వీటి ధరలు గతేడాది. రూ.80, ఈ ఏడాది ఏకంగా రూ.100 పెంచారు. దీంతో ఇంటిల్లిపాది వినోదానికి దూరం అవుతున్నారు. కేవలం యువకులు, పిల్లలు మాత్రమే వాటిలో విహరిస్తున్నారు.

# లించిన మాజీ ఎంపీ నామ కృషి - రాష్ట్రానికి నాలుగు కేంద్రీయ విద్యాలయాలు

**-ప్రజల ఆశల సాకారం దిశగా మాజీ ఎంపీ నామ అడుగులు**

**-రాష్ట్రంలో మాజీ ఎంపీ నామకు పలువురి కృతజ్ఞతలు**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



ఎట్టకేలకు మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు కృషి ఫలించింది. తెలంగాణ రాష్ట్రానికి నాలుగు కేంద్రీయ విద్యాలయాలు మంజూరు కావడంతో ఎంతోకాలంగా కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటు కోసం మాజీ ఎంపీ నామా చేసిన పోరాటానికి ఫలితం దక్కినట్టు అయింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి...తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన జిల్లాలకు అభివృద్ధి ప్రాధాన్యం ఇస్తూ, కేంద్రీయ విద్యాలయాలను అందుబాటులోకి తీసుకురావాలన్న సంకల్పంతో బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు నిరంతర కృషి చేసిన విషయం తెలిసిందే. రాష్ట్రం విభజన అనంతరం జిల్లాల పునర్వ్యవస్థీకరణ జరిగిన తరువాత, విద్యా రంగ అభివృద్ధికి కీలకంగా మారిన కేంద్రీయ విద్యాలయాల మంజూరులో నామ పాత్ర విశేషమైందనే చెప్పాలి. ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజల ఆశీర్వాదంతో రెండు సార్లు ఎంపీగా గెలిచిన నామ తన నియోజకవర్గానికి, రాష్ట్రానికి అనేక కేంద్ర పథకాలను తీసుకురావడంలో కృషి చేశారు. మొదటి సారి ఎంపీగా గెలిచినప్పటి నుంచే కేవీ బోధన సిబ్బంది, బోధనేతర సిబ్బంది, విద్యార్థుల సమస్యలు, విద్యాలయాల్లో మౌలిక సదుపాయాల కోసం ఆయన నిరంతర పోరాటం కొనసాగించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తరువాత, కొత్త జిల్లాలు వచ్చిన నేపథ్యంలో 17వ లోక్‌సభలో అనేక సార్లు పార్లమెంట్ లో రాష్ట్రనికి రావాల్సిన పలు కీలకమైన ప్రాజెక్టులపై ప్రశ్నలు అడగటంతో పాటు, కేంద్ర మానవ వనరుల శాఖ మంత్రికి లేఖలు రాసి విజ్ఞప్తులు చేసి సమస్యను ఢిల్లీ దాకా తీసుకెళ్లారు. దీర్ఘకాలిక కృషి ఫలితంగా కేంద్రం ఇటీవల నాలుగు కొత్త కేంద్రీయ విద్యాలయాలను తెలంగాణకు మం జూరు చేసింది. అందులో భాగంగా తెలంగాణ రాష్ట్రం లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కు యాస్పిరేషనల్ డిస్ట్రిక్ట్ కింద, ములుగు జిల్లా కేంద్రం లో , వనపర్తి జిల్లా నాగవరం శివార్ లో , జగిత్యాల జిల్లా చెల్గల్ లో నూతనంగా కేవీ లు ఏర్పాటు కానున్నాయి. ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న కేవీ లు 35, కొత్తగా మంజూరైనవి 4తో వాటి సంఖ్య 39 కు చేరనున్నవి. దేశవ్యాప్తంగా 57 కొత్త కేవీ లు మంజూరైతే అందులో 20 ఇప్పటివరకు కేవీ లేని జిల్లాలుకు, 14- ఆశావహ జిల్లాలు, 4 -ఎల్‌డబ్ల్యూఈ జిల్లాలు, 5 - ఈశాన్య రాష్ట్రాలు/పర్వత ప్రాంతాలు వున్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కేవీ మంజూరు కావడం ప్రత్యేక ప్రాధాన్యం కలిగింది. ఇది వెనుకబడిన, గిరిజన ప్రాంతాల్లో అక్షరాస్యత స్థాయి పెంచడంతో పాటు, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, రక్షణ మరియు పారామిలటరీ దళాల సిబ్బంది, హెవీ వాటర్ ప్లాంట్, ఎన్ఎమ్‌డీసీ, సింగరేణి బొగ్గు గనుల కార్మికుల పిల్లలకు నాణ్యమైన విద్య అందించే అవకాశం కల్పిస్తుంది. నామ కృషితో ఇటీవల భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నవోదయ విద్యాలయం కూడా స్థాపించబడింది.

ఇది స్థానిక విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా మారింది. విద్యా రంగానికి మాత్రమే కాకుండా ఖమ్మం జిల్లాకు శాశ్వత అభివృద్ధి తీసుకురావడంలో నామ పాత్ర విశేషమైంది. ఒక రాజకీయ నాయకుడిగా కాకుండా, ప్రజల సమస్యలపై లోతుగా ఆలోచించి, కేంద్ర స్థాయిలో ఫలితాలను సాధించే విజన్ ఉన్న నాయకుడుగా నామ నిలుస్తున్నారు అనుటలో సందేహం లేదు. నామ కృషి ఫలితంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం తో పాటు రాష్ట్రం లో మరో మూడు కేంద్రీయ విద్యాలయాల మంజూరుపై ప్రజలు, విద్యావంతులు సంతోషం వ్యక్తం చేస్తూ, ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

# ఐద్వా డివిజన్ మహాసభను జయప్రదం చేయండి...

**-ఐద్వా మండల నాయకురాలు భూక్య సైదమ్మ...**



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**

ఖమ్మం రూరల్ ఈనెల 5వ తేదీన మండలంలోని ఎం. వెంకటాయపాలెం గ్రామంలో జరిగే అఖిల భారత మహిళా సంఘం ఐద్వా పాలేరు డివిజన్ 5వ మహాసభను జయప్రదం చేయాలని సంఘం మండల నాయకురాలు భూక్య సైదమ్మ అన్నారు.మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ మండలంలోని కస్నాతండా గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా సైదమ్మ మాట్లాడుతూ... కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో మహిళలకు ఎన్నో హామీలు ఇచ్చారని ప్రతి మహిళకు నెలకు 2500 రూపాయలు,500 రూపాయలకే గ్యాస్ సిలిండర్,భూమి లేని వారికి సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.మహిళా సమస్యలపై ఈ మహాసభలో చర్చిస్తామని తెలిపారు. కార్యక్రమంలో అవిరేణి సావిత్రమ్మ,ఉరుబండి సైదమ్మ,ఉమా,జక్కుల లక్ష్మి,బాణోత్ లక్ష్మి,పెంటమ్మ,శైలజ, అదెమ్మ,ముత్యాలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించు కుందాం....

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**





పెనుబల్లి మండలం ఏరుగట్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ కరిముల్లా ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మట్టా దయానంద్ ఆదేశాల మేరకు స్థానిక ఎన్నికలకు అనుసరించవలసిన విధానాలను ప్రణాళికలపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా కరీముల్లా మాట్లాడుతూ...సత్తుపల్లి శాసనసభ్యులు డా"మట్టా రాగమయి దయానంద్, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మట్టా దయానంద్ నాయకత్వంలో రెండు గ్రామాలలో అభివృద్ధి పరుగులు తీస్తుందని అన్నారు. రెండు గ్రామాలలో భవిష్యత్తులో మరింత అధివృద్ధి జరగాలంటే ఎమ్మెల్యే మట్ట నాయకత్వాన్ని బలపరిచి స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని పిలుపు నిచ్చారు. అదేవిధంగా ఎప్పటినుంచో వున్న పోడు భూములు సమస్య కూడా ఈ ఎంపీటీసీ ఎలక్షన్ల అనంతరం పరిష్కారం జరుగుతుందని తెలిపారు. ఇల్లు లేని అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రెండు గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం ప్రభుత్వం అవాస్తవ ప్రకటనలపై దృష్టి సారించాలి

**-మోసాలను నుంచి యువతను కాపాడి, సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేయాలి**
**-రాజ్యాంగ పరిరక్షణ వేదిక సంస్థ జాతీయ అధ్యక్షులు – సయ్యద్ సాదిక్ అలీ.**



ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:
అసత్య, అవాస్తవ, మోసపూరిత ప్రకటనలపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించి, వాటి నివారణకోసం చర్యలు తీసుకోవాలని రాజ్యాంగ పరిరక్షణ వేదిక సంస్థ జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ కేంద్ర ప్రభుత్వాన్ని శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.. సమాజంలో యువతను ఆన్‌లైన్ బెట్టింగ్, అక్రమ ధనార్జన వంటి మార్గాల్లో మోసపరిచే ప్రకటనలు పెరుగుతున్నాయని, వాటికి అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని ఆయన పేర్కొన్నారు.సామాజిక మాధ్యమాల్లో వాస్తవమేదో, అవాస్తవమేదో గందరగోళం సృష్టించే ప్రకటనలతో యువతపై వత్తిడి పెరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.. ఇలాంటి ప్రకటనలు యువతను మానసికంగా ప్రభావిత చూపుతున్నాయన్నారు.
– కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కూడా నైతిక బాధ్యత వహించాలని, ఎవరైనా ఈ దుశ్చర్యల వలన నష్టపోయి ఉంటే, వారికి నష్టపరిహారం చెల్లించాలని అన్నారు. ప్రకటనలతో నష్టపోయిన కుటుంబాలు, వారి బారిన పడి వీధిన పడిన కుటుంబాలను గుర్తించి వారికి న్యాయం చేసి, దోషులను కఠినంగా శిక్షించాలని సయ్యద్ సాదిక్ అలీ కేంద్ర ప్రభుత్వాన్నీ డిమాండ్ చేశారు .ప్రజల భవిష్యత్తు, యువత ఆర్థిక ప్రగతి కోసం కేంద్ర ప్రభుత్వం అధికారిక ప్రకటనల ద్వారా స్పష్టత ఇవ్వాలని, . సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న అవాస్తవ ప్రకటనలు యువతను మోస గించకుండా అడ్డుకోవడం అవసరం అని ఆయన అన్నారు. సైబర్ విభాగ పోలీస్‌లు, సంబంధిత ఏజెన్సీలు ఈ విభాగంలో తక్షణ చర్యలు తీసుకోవాలి అని వారన్నారు.కేంద్రం ఈ విషయంపై సక్రమ తనిఖీ చేయకపోవడం వల్ల యువత భవిష్యత్తుపై ప్రభావం పడే అవకాశం ఉందని, వెంటనే వాస్తవాలను వేరు చేసి, అసత్య ప్రకటనలను నిరోధించాల్సిన అవసరం ఉన్నదని సాదిక్ అలీ పేర్కొన్నారు.

# యువతి పట్ల అసభ్యంగా ప్రవర్తించిన యువకుడు

## దేహశుద్ధి చేసిన వైనం





నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్
యువతి పట్ల అసభ్యంగా ప్రవర్తించిన యువకుడు ను చితకబాది వెల్లిన ఘటన మండలం లో చోటు చేసుకుంది.స్థానికుల కధనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండల కేంద్రం లో శుక్రవారం ఓ టిఫిన్ సెంటర్ వద్ద పార్కింగ్ దగ్గర జరిగిన ఘర్షణ లో నేలకొండపల్లి కి చెందిన రమేష్ అనే యువకుడు ఓ యువతి పట్ల అసభ్యంగా ప్రవర్తించటంతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు...కారు కు బైక్ అడ్డుగా ఉండటంతో ఇరువురు మధ్య ఘర్షణ జరిగింది.సదరు యువకుడు యువతి పట్ల దురుసుగా ప్రవర్తించాడు. దీంతో కోపోద్రికులైన సదరు యువతి కుటుంబ సభ్యులు దాడికి పాల్పడ్డారు.బాధితుడును స్నేహితుడు స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ కు తీసుకెళ్లి ప్రథమ చికిత్స చేయించారు.యువకుడు పై దాడి ని స్థానికులు అడ్డుకున్నారు.ఈ నేపథ్యంలో స్థానికులకు...దాడి చేసిన వారికి మధ్య వివాదం చోటుచేసుకుంది.ఈ ఘటనలో తీవ్రంగా గాయపడ్డ సదరు క్షేత్రగాత్రుడు రోడ్డుపై స్పృహ తప్పి పడిపోయాడు.

# దుర్గాదేవి శోభాయాత్రలో పాల్గొన్న మల్లిబాబు యాదవ్



కామేపల్లి సూర్య మేజర్ న్యూస్.
శ్రీ శరన్నవ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా దుర్గాదేవి పలు మండపాలలో కొలువై ఉండినవరాత్రులు పూర్తి చేసుకుని, నవరాత్రులతోపాటు బతుకమ్మ సంబరాలు ను ప్రతి గ్రామము ప్రతి వీధి ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. గురువారం నాడు కామేపల్లి మండలం లో మరియు పండితాపురం గ్రామంలో జరిగిన శోభాయాత్ర కార్యక్రమంలో పాల్గొన్న మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పలు మండపాల వద్ద ప్రారంభించి ఉత్సాహంగా యువకులు మహిళలతో కోలాటం దాన్సులు స్టెప్పులతో అలరించారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ సృష్టిలో శక్తికి ధైర్యానికి ప్రతిరూపమైన అమ్మవారి కరుణాకటాక్షాల వల్ల పచ్చని పైరులతో పంటలు కళకళలాడాలని, ప్రతి ఒక్కరూ సుఖశాంతులతో జీవించాలని కోరుకుంటున్నట్లుగా, దసరా శుభాకాంక్షలు తెలిపారు. దసరా పండుగ అంటేనే ప్రతి ఒక్కరికి ఎంతో ఆనందకరమైన పండుగని, విద్యార్థులకు దాదాపు 15 రోజులు దాకా సెలవులు రావడం వలన బంధువులు అమ్మమ్మల ఇండ్లకు వెళ్లి సంతోషంగా గడుపుతారని హర్షం వ్యక్తం చేశారు. దసరా పండుగకు ఒక ప్రత్యేకత ఉందని చెడుపై మంచి విజయం సాధించిన రోజు అని , పురాణాల ప్రకారం దుర్గాదేవి మహిషాసురుడు అనే రాక్షసుడిని సంహరించడం వలన ఆరోజు విజయదశమి కావడం వలన మనం ఉత్సవం జరుపుకుంటున్నామని, అంతేకాకుండా విజయదశమి రోజుననే శ్రీరాముడు రావణాసురుని సంహరించాడని, అదే విజయదశమి రోజున పాండవులు జమ్మి చెట్టుపై దాచిన తమ ఆయుధాలను విజయదశమి రోజున పూజ చేయడం వలన అప్పటివరకు రహస్యంగా ఎవరికీ కనిపించకుండా ఉన్న ఆయుధాలు తిరిగి తమ చేతులకు రావడం వలన యుద్ధం చేయటం వలన గెలుపు సాధించారు. పురాణాలలో ఏ కథలో ఎలాంటిది ఉన్నప్పటికీ సారాంశం మాత్రం చెడుపై మంచి తప్పక ఎప్పుడైనా గెలుస్తుంది అని దాని అర్థం అని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామాలలోని మహిళలు యువకులు, ప్రజలు భారీ ఎత్తున శోభాయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మేకల మల్లికార్జునరావు, శీలం పుల్లయ్య ఎస్.కె రబ్బానీ పాషా దేరంగుల తిరపయ్య రాయల నాగ శంకర్ భూక్య నాగేంద్రబాబు, బాదావత్ నాగరాజు, బానోతు ముత్తయ్య, బోడ నాగు, గుగులోతు కిషన్, బానోతు సీతారాములు, రాయల వెంకన్న, పాడి బండ్ల ప్రసాదు, బానోతు వీరనాగులు, బండి ఉపేందర్ బానోతు శ్రీను, మేకల మహేష్, మేకల లక్ష్మీనారాయణ, తురక బిక్షం, బండి ఎల్లయ్య, బత్తుల ఉపేందర్, గొడుగు సాయి, బత్తుల ఎల్లయ్య తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు

# తిరుమలయపాలెం పోలీస్ స్టేషన్‌లో ఆయుధపూజ



తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-
మండల కేంద్రమైన తిరుమలయపాలెం పోలీస్ స్టేషన్ లో స్థానిక ఎస్సై కూచిపూడి జగదీష్ ఆధ్వర్యంలో ఆయుధపూజను శుక్రవారం దుర్గదేవి అమ్మవారి నవరాత్రులులో భాగంగా ఆయుధాలకు, ప్రభుత్వ వాహనాలకు వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా పూజలు చేశారు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేసే ప్రతి పనిలో అధికారులు సిబ్బంది విజయం సాధించాలని ఆకాంక్షించారు. దుర్గమాత కరుణాకటాక్షాలు పోలీసులకు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షిస్తూ పూజలు నిర్వహించడం జరిగింది, చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా విజయదశమి పండుగను జరుపుకోవడం అలనాటి నుంచి వస్తున్న సంప్రదాయం సమాజంలో చెడును పారదోలేందుకు పోలీస్ విభాగం నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఈ సందర్భంగా సిబ్బంది, దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు

# పెనుబల్లి ముత్యాలమ్మ ఆలయానికి విరాళం



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....
పెనుబల్లి మండలం పెనుబల్లి గ్రామంలో కొలువైయున్న శ్రీ శ్రీ ముత్యాలమ్మ తల్లి సన్నిధి కుర్చీలను విరాళంగా అందించారు. పెనుబల్లి గ్రామానికి చెందిన బొర్రా వెంకటేశ్వర్లు అనసూయ దంపతులు వారి మనుమడు బొర్రా హరీష్ పేరున మీటింగ్ కుర్చీల నిమిత్తం రూ. 10,116 విరాళంగా ఆలకమిటీకి అందించారు. ఈ సందర్భంగా ముత్యాలమ్మ ఆలయ కమిటీ సభ్యులు దాతలను అభినందించి ధన్యవాదాలు తెలిపారు.

# విద్యుత్ షాక్‌తో వ్యక్తికి తీవ్ర గాయాలు



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్
విద్యుత్ షాక్ తో వ్యక్తి కి తీవ్ర గాయాలైయ్యాయి. వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని మంగాపురంతండా కు చెందిన తేజావత్ ధన్సింగ్ రహదారి వెంట చెట్టు కొమ్మలు కొస్తుండగా...విద్యుత్ వైర్ తెగింది.వైర్ ను విద్యుత్ తీగలకు లైన్ కలుపుతున్న సమయంలో ప్రమాదవశాత్తు షాక్ తగిలి తీవ్ర గాయాలైయ్యాయి. స్థానికులు ప్రథమ చికిత్స చేయించి మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు

# ట్రాక్టర్ డ్రైవర్ నిర్లక్ష్యమే అతని ప్రాణం తీసింది

కల్లూరు సూర్య న్యూస్ అక్టోబర్ 3 :
మండల పరిధి కప్పల బంధం గ్రామం లో బతుకమ్మ నిమజ్జనంలో భాగంగా బతుకమ్మలు పేర్చిన ట్రాక్టర్ డ్రైవర్ గుర్రాల వెంకటరామిరెడ్డి యొక్క నిర్లక్ష్యంతో ట్రాక్టర్ రివర్స్ తీస్తుండగా సిమెంట్ శిలాఫలకం కు తగిలి దాని ప్రక్కన నిలుచున్న వ్యక్తి ప్రభుత్వ ఉపాధ్యాయులు వేముల శ్రీనివాసరావు మీద అట్టి గోడ కూలి పడటంతో అతను అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది ట్రాక్టర్ డ్రైవర్ పై కల్లూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.